ఆంధ్ర సచిత్ర వారపత్రిక

	రూ	అణా
సంవత్సరం చందా	13	00
అర్ధ సంవత్సరం చందా	6	50
విడి ప్రతి		25

భారతి (సాహిత్య మాసపత్రిక)

సంవత్సరం చందా	12	00
అర్ధ సంవత్సరం చందా	6	00
విడి ప్రతి	1	00

Regd No. M 1118

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA R

సంపుటం 49 సంచిక 1

మంగళవారం 7 8-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదువుచున్నారా?
కుటుంబంలో ప్రతి ఒక్కరు చదువదగిన కథలు, విశేషాలు ఎన్నో ఉన్నాయి!!
విడువకుండా ప్రతివారము చదవండి

భారత సేనలు వెనుకకు మళ్లితేగాని ఉద్రిక్తత తగ్గదని చైనా మొండి జవాబు

సరిహద్దు సమస్యపై చర్చలకు అంగీకరిస్తూ అవి సానుకూలం గాకుండా చేయాలని పెకింగ్ ప్రయత్నం

అవతలివారు దురాక్రమణపంథాలో ఉన్నా శాంతియుతపరిష్కారమే భారతఆకాంక్ష: నెహ్రూ వెల్లడి

లడక్ పరిస్థితిపై లోక్‌సభలో ప్రధానమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 6

సరిహద్దుసమస్యపై అధికారుల నివేదిక ఆధారంగా చర్చలకు సిద్ధమేకాని ప్రస్తుతపు ఉద్రిక్తత తగ్గాలంటే భారతసేనలు వెనకకు మళ్లాల్సిందేనని చైనా భారత ప్రభుత్వ లేఖకు జవాబు పంపింది పిడివాదాన్ని సమర్థించుకునే చైనా జవాబు ఆశాభంగకరంగా ఉందని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో వెల్లడించారు

"చైనా దురాక్రమణధోరణిలో వ్యవహరిస్తున్నా ఆదేశం చెప్పే మాటలకు చేసేపనులకు ఎక్కడా పొంతన కుదరకున్నా శాంతియుతచర్చల ద్వారానే వివాదాలను పరిష్కరించుకోవాలని భారత్ అభిమతం అని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇవ్వాళ లోక్‌సభలో లడక్ పరిస్థితి పై ఒక ప్రకటన చేస్తూ చెప్పారు

అయితే భారత అఖండత్వానికి ముప్పు ఏ వైపునుండి వచ్చినా దృఢంగా ఎదుర్కోడానికి అవసరమైతే బలప్రయోగం చేయడానికి వెనుకాడబోమని శ్రీనెహ్రూ హామీ ఇచ్చారు

సంప్రతింపులు ప్రారంభమవడానికి ఉద్రిక్తతతగ్గి సరైన వాతావరణం కల్పించాలని కోరుతూ జూలై 26 న భారతప్రభుత్వం పంపిన లేఖకు నిన్ననే చైనా జవాబు వచ్చిందనీ అది చాలా ఆశాభంగకరంగా ఉందని ఆయన అన్నారు తమ పిడివాదాన్ని నిలబెట్టుకోడానికి లోగడ చేసిన అదే పణులనే చైనా పునశ్చరణ చేసిందని నెహ్రూ చెప్పారు

అధికారుల నివేదిక ఆధారంగా సరిహద్దు సమస్యపై చర్చలు ప్రారంభించాలని భారత ప్రభుత్వం చేసిన సూచనను చైనా ఒప్పుకొన్నదంటూ చైనా లేఖలో అందుకు సంబంధించిన చేరాను ప్రధాన మంత్రి చదివి వినిపించారు

ఇటువంటి చర్చలకు ముందుగా ఎలాంటి పరతులూ అక్కర లేదని అయినా భారతి సేనలు చైనా భూభాగంలోకి చొచ్చుకొనివెళ్లడం కట్టిపెట్టవలసి ఉద్రిక్తత తగ్గబోదని చైనా తన లేఖలో పేర్కొన్నది

"చైనా ప్రభుత్వంగాని, భారత ప్రభుత్వంగాని యుద్ధాన్ని కోరుకోడంలేదు కనుక ఉభయ ప్రభుత్వాలు రాయబారాల ద్వారానే సరిహద్దు సమస్యను పరిష్కరించుకోవాలని అభిప్రాయపడ్డాయి గనుక ఉభయ దేశం అధికారుల నివేదిక ఆధారంగా సంప్రదింపులకు ఆలస్యం లేకుండా ప్రారంభించాలనీ పరిస్థితి త్వరగా జరగాలి పిడివి ఎప్పుడు ప్రారంభించాలి, ఎలా ప్రారంభించాలి అనే విషయాలను దౌత్య పరమైన మార్గాల ద్వారా సమాలోచనలు జరిపి తేల్చుకోవాలి' భారత ప్రభుత్వం ఈ ప్రతిపాదనను నిర్మాణాత్మకంగా పరిశీలించి వీలైనంత త్వరలో సమాధానమివ్వగలదని చైనా ప్రభుత్వం ఆశిస్తోంది" అని చైనా లేఖలో వుంది—

భారత ప్రభుత్వం జూలై 26 న చైనా పంపిన లేఖలో ఇలా ఉంది ప్రస్తుతపు ఉద్రిక్తతలు పడలి పరిస్థితి వాతావరణం ఏర్పడగానే భారతి చైనా సరిహద్దు సమస్యపై 1960 లో భారత చైనా ప్రధానులు తమ సమావేశంలో నిర్ణయించిన పీతి అధికారుల నివేదిక ఆధారంగా సంప్రదింపులకు భారతి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. చైనా ప్రభుత్వం ఉద్రిక్తతల సడలింపుకు భారతి ప్రభుత్వం చేసిన విన్యాసాత్మకమైన సూచనలను అభినందించగలదని ఆశిస్తున్నాం

శ్రీ ఎస్ ఎస్ ద్వివేది, ప్రధాన మంత్రి చెనాలేఖకు జవాబు పంపేముందు, లడక్ పరిస్థితిపై చర్చకు అవకాశమివ్వవలసి కోరారు విదేశీ వ్యవహారాలపై చర్చ జరిగేటప్పుడు లడక్ విషయంగూడా చర్చించవచ్చునని ఇతర ప్రభుత్వాలకు గ్రాసీ లేఖలు చర్చ జరిగదని శ్రీ నెహ్రూ అన్నారు

సాయంకాలం కార్యక్రమం నిర్ణయంపుం చర్చల తర్వాతి, విదేశీ వ్యవహారాల చర్చకు తేదీ నిర్ణయించడానికి సభాపతి అంగీకరించారు

మద్రాసుకు శ్రీ సంజీవయ్య రాక

మద్రాస్, ఆగస్టు 6 "జాతీయ సమైక్యత అనేది ఒక్కరోజుతో వచ్చేదికాదు. అదొక నిరంతరము సాగేపని" అని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య చెప్పారు

శ్రీ సంజీవయ్య ఇవాళ మధ్యాహ్నం విమానములో ఢిల్లీనుండి ఇక్కడికివచ్చారు వారివెంట ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యకూడా వున్నారు

మద్రాస్ మంత్రి శ్రీ వి రామయ్య తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె టి కోశలాం యస్ కె సంగప్పరాయ శాయుడు, శ్రీ కె వరదప్ప వగైరా మిత్రులు విమానాశ్రయంలో కాంగ్రెసు అధ్యక్షునిని పూలమాలాలంకృతులు చేసి స్వాగతము చెప్పారు.

విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ద్రవిడము పేట్రకజగమును గట్టి సర్వులు తీసుకోవలసిన విషయం భారత ప్రభుత్వమువారి ఆలోచనలో వుండి వుండవచ్చని కాంగ్రెసు అధ్యక్షులు సూచించారు

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గము ఉప ఎన్నికలో విజయావకాశాలు గురించి మాట్లాడుతూ తాను విజయం తప్పకుండా పోటీచేస్తాను తీవ్రపైనదని శ్రీ సంజీవయ్య చెప్పారు

శ్రీ సంజీవయ్య ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు విమానాశ్రయంనుండి పార్టీ ప్రభుత్వ అతిథిగృహానికి వెళ్లారు రేపు ఉదయం బయలుదేరి చిత్తూరు వెళతారు

మంత్రివర్గ విస్తరణ సంగతి అధిష్ఠానవర్గానికే తెలియదు

అనుమతికి అభ్యర్థన రాలేదని కాంగ్రెస్ అధ్యక్షుని వెల్లడి

ఎన్నికోద్యోగి నియామకం సమస్య కార్యవర్గం పరిశీలించాల్సి ఉంటుందని సంజీవయ్య జవాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ ఆగస్టు 6:

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణను గురించి ముఖ్యమంత్రి నాకేమీ వ్రాయలేదు. విస్తరణ అనేది వుంటే తప్పక కేంద్ర పార్లమెంటరీ బోర్డు అనుమతిని పొందవలసివుంటుంది' అని అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఇవ్వాళ పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ బేగంపేట విమానాశ్రయంలో చెప్పారు

ఆంధ్రప్రదేశ్ మంత్రివర విస్తరణను గురించి ముఖ్యమంత్రి మీ శేషయి జాబు అనుమతి నిమిత్తం జాబు వ్రాశారా? అగా "లేదు" అని శ్రీ సంజీవయ్య చెప్పారు మంత్రులను అదనంగా చేసినా ఉపమంత్రులను చేసినా మంత్రివర్గ విస్తరణ జరిగితే కాంగ్రెసు అగ్రతులు అనుమతిని పొందాలికదా? అని అడగా శ్రీ సంజీవయ్య "తప్పకుండా కేంద్ర పార్లమెంటరీబోర్డు అనుమతిని పొందవలసి వుంటుంది తాత్కాలిక ఒరిస్సాలో జరిపిన ముఖ్యమంత్రి అనుమతికి వ్రాసి అనుమతిని పొందారుగదా!' అన్నారు

వచ్చే కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పక్ష ఎన్నికోద్యోగి నిర్ణయం తీసుకు విషయం పరిశీలన మంత్రాలలో వస్తుందా? అని అడగా శ్రీ సంజీవయ్య "లేదు అది చాలా స్వల్పమయిన విషయం అన్నారు 'మరి దానిని ఎవరు నిర్ణయించవలసి వుంటుంది? అని అడగగా కాంగ్రెసు కార్యవర్గం' అన్నారు. 'కాంగ్రెసు కార్యవర్గం కాంగ్రెసు అధ్యక్షులకు వారిని నిర్ణయించే అధికారం ఇవ్వవచ్చుగదా? అనగా, ఔను' అని సెలవిచ్చారు

మధ్యప్రదేశ్‌లో మళ్లీ శ్రీ శుక్లాదా పదవిలోకి ముఖ్యమంత్రిగా వచ్చే విషయం పరిశీలనలో వున్నదా అనగా ఇప్పుడు చెప్పదగినదేమీలేదు అని శ్రీ సంజీవయ్య అన్నారు

బొంబాయి తాము తమ్యా మూసివుడు కాంగ్రెసును పంపుడి ప్రజలు పూర్వ అదగలను పిలదింపారని ప్రశ్న గోవా లాలా అనందకరయి వుందని మైన ప్రాంతమును అక్కడ కాంగ్రెసు బలపరచడానికి ప్రజలు ముందుకు వస్తున్నారని చెప్పారు తాము ఢిల్లీ చేరాక సుప్రీం కోర్టు, పంజాబ్, రాష్ట్రాలవారు అప్పీలు సమర్పించిన తీర్పు ఇవ్వవలసి వుంటుందని, అక్టోబరులో భువనేశ్వర్‌లో జరిగే కాంగ్రెసు సమావేశాల పరిశీలనకు పర్యవలసి వుంటుందని చెప్పారు అప్పుడే పరిస్థితి పరిపక్వమవుతుందని శ్రీకాకుళం మున్నగు ప్రాంతాలు పర్యవలసి వుంటుందని శ్రీ సంజీవయ్య చెప్పారు

శ్రీ సంజీవయ్య ఢిల్లీనుంచి విమానంలో బేగంపేట విమానాశ్రయంవద్ద దిగడంతో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఖద్దరు మాలను సమర్పించి అభినందించారు అనంతరం శ్రీయుతులు అల్లూరి, ముదిగొండ వెంకట్రావు, పిడతల రంగారెడ్డి, వెలిగల త్రివేణి నారాయణ, పన్నాల నేని వెంకట్రావు, లకుమాపురం లక్ష్మీనారాయణదాసు, బొమ్మకంటి ఎర్రయ్యలు స్వాగతమిచ్చారు శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రి తమ సుదీర్ఘ చిరునవ్వుతో వారి అభినందనలను కృతజ్ఞతాపూర్వక నమస్కారాలతో స్వీకరించారు

ఇవ్వాళే కాకినాడలో సమావేశం మగిసాక విశాఖపట్నం వెడుతున్న శ్రీ తెన్నేటి విశ్వనాథం విమానాశ్రయంలో కనుపించినప్పుడు శ్రీ సంజీవయ్య వారికి నమస్కారాలు తెలిపారు 'దీర్ఘాయుష్మాన్‌భవ అని శ్రీ విశ్వనాథం వారిని ఆశీర్వదించారు

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్యతోపాటు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య ఇవ్వాళే విమానంలో మద్రాసు వెళ్లారు వారేకుండు శ్రీ సంజీవయ్య తిమను చూడవచ్చిన వారందరితో కరచాలనం చేసి సాదరపూర్వకంగా సెలవు పుచ్చుకున్నారు.

స్త్రీగా పుట్టుకకు రైతువనిత ద్వేషం

పాటియాలా, ఆగస్టు 4 రాజ్‌పుర తహసీలులోని కామిఖుర్ద్ గ్రామంలో నివసిస్తున్న 45 ఏళ్ళ రైతువనితకు స్త్రీలంటే ఎంతో ఆసహ్యం

చిన్నతనంలో తన తల్లితండ్రులు పెట్టిన మహేశ్వరీ పేరు వద్దన్న ఆమె 'సుఖాసింగ్' అనే మగ పేరును ధరించింది మగ వాళ్ళలాగ తలపాగా చుట్టుకుని రోజంతా పొలంలోపని చేస్తుంది

పెళ్ళి చేయాటానికి తల్లితండ్రులు బంధువులు చేసిన ప్రయత్నాలన్నిటినీ కాలద్రోసింది ఇప్పుడామె గ్రామ పంచాయతీలో సర్పంచులు

పాటి గ్రామస్థులు ఆమెను స్త్రీగానే భావించటం మాని పురుషుని అనే చెప్పుకుంది (పాశ్చిమ)

మద్రాస్‌లో రష్యా కాన్సుల్ కార్యాలయం

మద్రాసు ఆగస్టు 6. త్వరలో మద్రాసు నగరంలో రష్యా కాన్సుల్ కార్యాలయం ఒక దానిని ప్రారంభిస్తామని ఢిల్లీ ప్రధానకార్యాలయ అధికారి శ్రీ ఫెర్న్‌కాపోవ్ నేడిక్కడ విలేకరులతో చెప్పారు

భూమి తేడాలు చూడకుండా శిస్తు పెంపకం అన్యాయం

రైతుకు హాని కల్గించడంగాక మరేమీ కాదని శాసనపరిషత్‌లో తీవ్ర విమర్శ

స్వతంత్ర పార్టీ సభ్యుల నిష్క్రమణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ ఆగస్టు 6:

నేడు ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ అదనపు శిస్తు బిల్లుపై రెండురోజుల చర్చ ప్రారంభించింది అన్నిపక్షాలకు చెందిన సభ్యులు ఈ బిల్లు రైతాంగానికి తీవ్రమైన నష్టము కలిగిస్తోందని విమర్శించారు

పరిషత్ అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షత వహించారు

చర్చ జరుగుతున్నప్పుడు స్వతంత్ర పార్టీ సభ్యులు బిల్లుపై నిరసనగా వాకౌటుచేశారు

శ్రీ అరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి (కమ్యూ) చర్చను ప్రారంభిస్తూ ఈబిల్లు వలన వ్యవసాయ రంగముపై తీవ్ర పరిణామాలు కలుగుతాయనీ ఈ కొత్త రైతు పరిస్థితి అధ్వాన్నముగా వుందనీ అన్నారు

"రైతు నికర ఆదాయం పెరిగిందని మంత్రి చెప్పింది పరికాదు ధరలు పెరిగినా వ్యవసాయ ఖర్చులు విపరీతముగా పెరిగాయి రైతు బుణభారముతో క్రుంగిపోతున్నాడు రిజర్వ్ బ్యాంకు వారు చేసిన దర్యాప్తు మాస్తే ఈ బుణభారము ఎంత దుర్భరముగా వుందో తెలుస్తుంది ఈ అదనపు శిస్తువిధింపులో ఒక న్యాయమూ క్రమమూ లేదు మోయలేని రైతుకూడా దీనికి ఇమ్మడోలల సింధే. అంతేగాగు పేరు అందెభూమికి పశాలమంతో పేరు 'అందని భూమికి ఒకరేటు నిర్ణయించడము ఏమి న్యాయమని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను

భూమి రాళ్ళు పట్టి లోగాతరాలు నిర్ణయించబడ్డాయి అది న్యాయము కూడా కాదు ఈ పాడు ప్రభుత్వము అన్ని తరాల భూములను ఒకేగాట కట్టివేసినట్టిది ఉదాహరణకు అనిఫ్ నగర్ ప్రాజక్టుక్రింద భూములలో ఎకరాకు 8 బస్తాలు పండితేగొప్ప ఈ భూములు కూడా రు 20 నుండి 26 వరకు చెల్లించాలని అనడము ఏమి న్యాయ మో అర్థముకాదు. అల్లాగే వైరాప్రాజక్టు క్రింద భూములకు కూడా నీరు సక్రమంగా లభించదు మూసీ ప్రాజక్టులో కూడా తరచగా నారుమడులు వర్షము ఎడకపోతే నీరు వుండదు అందువల్ల పంటకూడా అంతి మాత్రముగా వేస్తుంటారు తెలంగాణాలో సాగిరకము భూములు చాలా వున్నాయి వీటిపై ఎక్కువ శిస్తు వేయడము ధర్మంకాదు

శ్రీ మందులు పరసింగరావు (కాంగ్రెసు) "దేశము అభివృద్ధి కావాలంటే దబ్బు అవసరం ఇందుకు అప్పులు కావాలి తేవాలి భిక్షమైనా ఎత్తాలి లేదా వ్యక్తిగతముగా అయితే దొంగతనమైనా చేయాలి. కేంద్ర ఆర్థికమంత్రి విదేశాలలో పర్యటించి అప్పులు తెస్తాడు అయితే మనము మాత్రం స్వయంగా కొంతధనము సేకరించాలి అల్లాంటప్పుడు ఈ బిల్లు అవసరమైనదని అంగీకరించాలి

నేను 'పన్ను చెల్లించే శాహుకు వుందా లేదా?' అనే వాదనలోనికి పోదల్చలేదు ప్రతి పౌరుడు త్యాగము చేయాల్సిందే స్వాతంత్ర్య పోరాటములో ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధమైన మనము ఈపాడు డబ్బుకోసమేం కచ్చేటప్పటికి మనము తిటలాయిస్తున్నాము

"తెలంగాణాలో మాగాణి భూములపై శిస్తురేటు అధికముగా వున్నదనుట నిజము అయితే ఈ ప్రాంతమువారికి కొంత రాయితీ లభించినమాటకూడా వాస్తవము ఇవి పత్యులు గుర్తించాలి మందుతరాలవారన్న సుఖంగా వుండాలంటే మనము ఈ పాడు కొంతభారము వహించక తప్పదు"

శ్రీ రుద్రరాజు రామలింగరాజు (కాంగ్రెసు) ఈ బిల్లు విషయమై గోదావరి డెల్టాలోని రైతులు చాలా ఆందోళనగా వున్నారు కాకినాడ, రాజోలు, అమలాపురం నెందలేక తాలూకాలలోవున్న సాగిరకముభూములన్నాయి వీటిపై వాలున్న అయినదట్లు అదనపుశిస్తు విధిస్తే రైతుతరించలేడు అన్నితరాలను ఒకేగాటకట్టి అన్నింటికీ ఒకేరేటు నిర్ణయించడము న్యాయముకాదు"

శ్రీ రామలింగరాజు తమ ప్రసంగములో గోదావరి డెల్టా అంతా బంగారము పండుతుందనడము కూడా న్యాయంకాదని అక్కడ కూడా చవుడుభూములు ముంపుకు నిత్యము గురియయ్యేభూములు సాగిరకము శివరు భూములు వున్నాయనీ వీటిలో రాలబడి చాలా తిప్పకష్టమనీ చెప్పారు అందువల్ల తుభారాన్ని ఈరైతాంగము మోయలేదని అయిన అన్నారు

గోదావరి ఆనకట్ట నిర్మించినా నూరెళ్లుదాటింది అది ఎప్పుడు ఎమౌతుందో ఎవరికీ తెలియదు

బరాజ్ నిర్మించవలసిన అవసరము చాలావుంది ఇందుకు ప్రజలు రుణకోట్లు అప్పుగా ఇవ్వాలని పబ్లిక్ వర్క్సుమంత్రి అన్నారు అందుకు మేము సిద్ధమే పంటత్యాగానికి కోటి రూపాయలు చొప్పున అయిదేళ్లలో రుణకోట్లు ఇస్తామని గోదావరి డెల్టా రైతాంగము తిరస్కరిస్తే హామీఇస్తున్నాను" అని శ్రీ రామలింగరాజు అన్నారు

శ్రీ గొర్రెపాటి బుచ్చిఅప్పారావు (కాంగ్రెసు) ప్రజా జీవితములో అసంతృప్తిలేని సంబంధములేని విధముగా వున్న ఈబిల్లు రాష్ట్రరాజ్యములో అరోపంతు శిస్తు వుండేదని మంత్రి చెప్పారు ఈపాటిస్థితికి పోలిక ఏమైనా వుందా అని అడుగుతున్నాను పన్నులు పెంచుతున్న ప్రభుత్వము ప్రజలకు ఏమి సౌకర్యాలు కలిగిస్తున్నదో? ఏ పని చేయాలన్నా ప్రజలు విరాళాలు వ్యాపలంటున్నారు. ఇదొక్కడి న్యాయం? ఇదేనా రామరాజ్యము భూమిధర పెరిగిందని ఎన్నులు అధికము చేస్తామనే వాదను అర్థరహితము ధరలు అన్నిటికీ పెరిగాయి ఒక భూమి మీదనే ఎక్కువపన్నులు ఎందుకు వేయాలి? ఎవరానికి వ్యవసాయం ఖర్చులు పెరిగాయి. కాబట్టి నికర ఆదాయము పెరుగలేదు. పోరులేగుగకా అని రైతుపై ఎంతకు లూనపోడము న్యాయముకాదు ఈ బిల్లుపై ప్రజాభిప్రాయము తీసుకోకపోడము విచారకరము అధవా మీరు ఈ బిల్లును అమలు జరుపబూనుకుంటే రైతాంగానికి పరోక్షం నిరాకరణే గత్యంతరము

శ్రీ తూర్పాటి లక్ష్మారెడ్డి (కాంగ్రెసు) ఈ బిల్లును బలపరుస్తున్నాను రైతుకు ప్రభుత్వము ఎక్కువ సౌకర్యాలు కలిగిస్తోంది రైతు ఆర్థికస్థితి నిస్సందేహంగా మెరుగైంది ఆంధ్రలోకంటే తెలంగాణాలో కొద్దిపన్నువున్నదని అంగీకరించాలి వెనుకబడిన కోయ ప్రాంతాలలో మెట్ట భూములకు ఎకరాకు 0.80 పైసలకు మించరాదు నీరులేని చెరువులను మొదటి తరగతి నీటివనరులుగా పరిగణించడమూ న్యాయంకాదు

'పాండిచ్చేరికి ప్రత్యేక ప్రతిపత్తి'

ఏరాష్ట్రంలోనూ విలీనం చేయమని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 6

వెనుకటి ఫ్రెంచి స్థావరమైన పాండిచ్చేరికి ప్రత్యేకప్రతిపత్తిని వుంచుతామని దేనిలోను విలీనం చేయమని దానికి కేంద్రపాలిత ప్రాంతానికి వుండే హోదా అంతరంగిక విషయాల్లో స్వయంపాలనాధికారం యిస్తామని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో వివరం చేశారు

దానిప్రజలు యిదుకు ఖిన్నంగా కోరితే తప్ప యిది యిలాగే జరుగుతుందని ప్రధాని శ్రీ నెహ్రూ శ్రీ పి కె దేవ్ వేసినప్రశ్నకు సమాధానంచెప్పారు పాండుచేరి రాష్ట్ర మద్రాసులోను విలీనం చేస్తారా? అని శ్రీ దేవ్ ప్రశ్నించారు

"ఇదివరకే పాండుచ్చేరిని ప్రత్యేకంగా వుంచుతామని హామీ యిచ్చాం అగ్రెసు చేయాలని" శ్రీ నెహ్రూ చెప్పారు

"ప్రత్యేక కాపు ధిను యిస్తారా? అని శ్రీమతి రేణుకా చక్రవర్తి అడిగారు ఇస్తాము అని యిస్తాము అని ఏదీ అప్పుడే చెప్పలేమని, ఆ విషయం ఆలోచనలో వున్నదని ప్రధాని అన్నారు

శ్రీ పి రేవ్ ముఖర్జీకి జవాబిస్తూ "పాండుచ్చేరి ప్రజల హక్కులను వేటికీ భంగం రానివ్వమని ఎంతో ఎక్కువ వీలైతే అంతకు మేరకు ఆ ప్రజలకు స్వయంనిర్ణయాన్ని యిస్తామని" ప్రధాని నమ్మబలికారు

వెనుకటి ఫ్రెంచి అధిపత్యంలో నున్న భారతదేశంలోని భాగాలకు భద్రతకు స్వాతంత్ర్యానికి అని ఉమానాథ్ అడిగారు ఇవ్వాళ్ళ సరిచి అవక విధులంగా చ్యుపామని యీ ప్రశ్న యిది వరకే కొంత ప్రస్తావించామని ప్రధాని అన్నారు

ఎయిర్ హోస్టెస్ కేసు

పోలీసులు గాలిస్తున్న వ్యక్తి కోర్టుకు స్వాధీనం

న్యూఢిల్లీ ఆగస్టు 6: ఎయిర్ హోస్టెస్ అపహరణకేసులో పోలీసులకు దొరకకలనియున్న శ్రీ రాజేంద్రసింగ్ నేడు న్యూఢిల్లీలోని డ్యూటీ మేజిస్ట్రేటు శ్రీ అంబాప్రసాద్ కోర్టుకు స్వయంగా స్వాధీనమయ్యారు అతడి కోర్టువారి నిర్బంధంలో వుంచుతి

మేజిస్ట్రేటు పుత్రిస్వ జారీచేశారు

ఇదివరలో పోలీసులు కనుగొని అరెస్టుచేశారు

స్వతంత్ర రాజ్యంగా జమైకా అవతరణ

307 ఏళ్ల బ్రిటిష్ దాస్యానికి స్వస్తి

కింగ్‌స్టన్, ఆగస్టు 6 జమైకాకు గత అర్ధరాత్రిలో 307 సంవత్సరాల బ్రిటిష్ పాలన నదిలిపోయి స్వాతంత్ర్యం లభ్యమైంది నలుపు పసుపు ఆకుపచ్చ రంగులుగల స్వాతంత్ర్య పతాకాన్ని తొలిసారి ఎగురవేసి ప్రజలు బ్రహ్మాండమైన ఉత్సవాలు జరుపుకున్నారు

యూనియన్ జాక్ దించేసి స్వాతంత్ర్యదినశాసనం ఎగురకస్తూవుండగా జమైకాలోని 4000 గ్రామాలలోను గుడిగంటలు బడిగంటలు మోగాయి దీపములతో దీపావళి తీపావళి నాకలన్నీ పైరవెలు పూరించాయి

ఈ ఉత్సవాలలో ఎలిజబెత్ రాణి సోదరి, యువరాణి మార్గరెట్ అమె భర్త ఎర్ల్ స్నోడన్‌లు పాల్గొన్నారు.

ప్రకటన

బాపట్ల (గుంటూరు జిల్లా)లో ఆంధ్రపత్రిక దినపత్రిక భారతులను వారి స్వంత భాగ్యతిపై విక్రయించుకొనుటకు శ్రీ ఎల్ సత్యనారాయణరావుగారి స్థానే శ్రీ కె ఎల్ ఎన్ కర్మగారు 1 8 1962 తేది నుండి నియమింపబడినారు

మేనేజరు
ఆంధ్రపత్రిక

అద్భుతాన్ని పొందండి
300 600 రూ 1200 రూ॥, 50 పై బా॥ 1 కి 2 బా॥ వొచ్చు ప్రతిరోజు రెండు తుంపర్లలో అదనపెట్టిన పద్ధతిని పొందండి
SUJATA (Pri) LTD
Qutab Road DELHI

డాక్టర్ వృత్తి చేయండి!
విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్ ద్వారా మీ యోగ్యతకు తగిన వర్తమానం రిజిష్టర్ కాలేజ్ ద్వారా డిప్లొమా పొందండి
ప్రస్పెక్టస్ 5 ఉచితం పంపబడ్డాయండి
INDIAN HOMOEOPATHIC COLLEGE (APM) JULLUNDUR CITY

సాహినీస్ (మద్రాస్) ఫోన్ 88310
రాజమహేంద్రి థియేటర్ యువరాజా వారి
రోజూ మ॥ 3 సా॥ 6-15, రా॥ 9 30 కు
శుక్రవారం నుండి
ఆరవ వారం
ప్రపంచములోని ముఖ్యనగరాలన్నింటిలో "ఈ పాలు మేటి చిత్ర మనుకుండింది గనుక్కాటు కలిగించే పన్ని శాలలో నిండియున్న గ్రహాలలో మేటి!
'నవరోజ్ ఫిరంగులు'
(కలర్ & సినిమాస్కోపు) అందరికి
గ్రెగరీ పెక్ — డేవిడ్ నివెన్
రాత్రి ఆటలకు రాత్రి బస్సులు గలవు

వేలంపాటలు
క్రింది పరిమాణములు గల యర్లు విజయపురి సాగర్ నాగార్జునసాగర్ డాం, పల్లాండు జిల్లాలోని రవాణా యార్డులందు తేదీ 4-9-62 ఉదయము 9 నుండి మధ్యాహ్నము 12 గంటలవరకు బహిరంగవేలములో అమ్మబడును అమ్మకపు మరతులు మరియు ఇతర వివరములను మెకానికల్ డివిజను నెం H హిల్ కాలనీ నాగార్జునసాగర్ డాం ఆఫీసు ద్వారా పొందవచ్చును.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
మెకానికల్ డివిజను నెం 2,
ఎన్ ఎస్ డామ్.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ శాఖ
నెల్లూరు
పనిపేరు నెల్లూరుజిల్లా — నెల్లూరు తాలూకా కనుపర్తిపాడు రెగ్యులేటరు నుండి మోడల్ చేయుట మరియు సర్వేపల్లి రిజర్వాయరుయొక్క సప్లయి చానలును అభివృద్ధి పరుచుట
సూపరింటెండింగు ఇంజనీరుగారి ఆఫీసులో తే 31 8-62 వ పైపనికి కొటేషన్ ఫారంలో సీలు టెండర్లు తీసికొనబడును
టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రూ 10-20 నయా పైసలు
టెండరు డాక్యుమెంటులు కోరుటకు ఆఖరుతేది 22-8-1962
టెండరు ధరావతుగా రు 4900
మీర్ ఖుర్షీదుద్దీన్ అహమ్మద్ ఖాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు
నెల్లూరు సర్కిల్, నెల్లూరు

దరిశి పంచాయితీ సమితి
టెండరు నోటీసు
ఈదిగువ సదహరించిన ఎనిమిది సీలు చేసిన టెండర్లు శ్రీ దరిశి పంచాయితీ సమితి బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరు వారికి తే 20-8-62 సాయంత్రం 4-00 గంటలవరకు తీసికొనబడును అదేరోజు సాయంత్రము 4-30 లకు అచ్చట హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరవబడును
(2) టెండరు ఫారములు తదితర వివరములు 13-8-62 వ తేదీనుండి ఆఫీసు పనిచేయు కాలములో ఆఫీసు మేనేజరు గారి వద్దనుండి పొందవచ్చును టెండరు ఫారములకొరకు పంపు దరఖాస్తు తోడాని ఖరీదును దరిశి బ్లాక్ ట్రెజరీలో "దరిశి పంచాయితీ సమితి శాండ్రుకు" జమకట్ట దానిఖాలా వాను జతపరచి పంపవలెను పోస్టేజు, డబ్ల్యు డి మైనర్ యిరిగేషన్ జిల్లాపరిషత్, రెవ్యూ కెడి ఇంజనీరింగు ఫారమ్స్, కంట్రాక్టర్లు టెండర్లు పెట్టుటకు అర్హులు.
టెండర్లలో ఏ ఒక్కటి గాని, లేక అన్నియు గాని ఏ కారణము తెలుపకయే నిరాకరించుటకు యీ సమితి బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరు వారు అధికారము గలిగియున్నారు ఉదాయపుపన్ను కాంట్రాక్టు పర్మిషిటీ టెండరుతో జతపరచి పంపవలెను.
పనిపేరు దరిశి పంచాయితీ సమితి కార్యాలయ భవన నిర్మాణ ఎస్టిమేటు మొత్తం రు 57,600 కంట్రాక్టువివరం తేదీకి ముందుగా కట్టవలసిన డిపాజిటు రు 1 440 తర్వాత కట్టవలసిన డిపాజిటు రు 1,440. టెండరు ఫారము ఖరీదు రు 15-30
బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసరు దరిశి

బొంబాయి గుజరాత్, పశ్చిమబెంగాల్, మద్రాస్ రాష్ట్రాల రైల్వే సర్వీస్ కమిషన్ల అధ్యక్షులు ఇటీవల ఉదకమండలంలో సమావేశమై వివిధప్రాంతీయ సమస్యలపైనా చర్చలు జరిపారు మద్రాసు రైల్వే సర్వీస్ కమిషన్ అధ్యక్షులు శ్రీ టి కె ఎం విల్సన్ గారు అధ్యక్షత వహించారు

పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తా॥ పోతవరం పంచాయితీ
టెండరు నోటీసు
ఈక్రింద నమోదైన పనులకు సీలు చేసిన టెండర్లు తే 20-8-62 సాయంత్రం 3 గంటలకు పోతవరం పంచాయితీ అధ్యక్షులచే తీసుకొనబడును. నిర్ణీతమైన డిపాజిట్లు ఆఫీసులో చెల్లించి రసీదులు పొంది టెండరు ఫారములకు జతపరచి పంపవలెను అదేతేదీన టెండరుదార్ల సమక్షములో 4 గంటలకు టెండర్లు తెరవబడును యితర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును

వరుస నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన డిపాజిట్టు
		రు	రు.
1	పోతవరం గ్రామములోని క్వార్టర్స్ రోడ్లు బాగుచేయుటకు	1400/-	70-00
2.	—డిటో— గ్రామంలోని పాయిఖానా రోడ్డు కట్టుటకు	1750/-	87-50
3	—డిటో— గ్రామంలో పైపు డ్రెయిన్సు త్రవ్వుటకు	720/-	36-00

పోతవరం పంచాయితీ
తే॥ 3-8-1962 } సం॥ పనుమర్తి వెంకన్న ప్రెసిడెంటు

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు నెం 34/CN/1962 Dated 3-8-62

చీఫ్ ఇంజనీర్/కన్స్ట్రక్షన్ దక్షిణరైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8 వారు, యీ క్రింద తెలిపిన పనులకు వేరువేరుగా సీలుచేసిన టెండరు ఆయా పనికి యెదురుగా తెలిపిన తేదీలలో మ॥ 12 గంటలకు అందుకోవెదము.

వరుస నెం.	పనిపేరు	పనియొక్క సుమారు కొలతవిలువ	ఎర్నెస్టు మొత్తము	టెండరు ఫారం ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు ఫారం జారీకి ఆఖరు తేది	ఎర్నెస్టు మొత్తము డిపాజిటుకు ఆఖరు తేది	టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది	టెండర్లు తెరవబడు తేదీ
		రు.	రు.	రు.					
1	మద్రాసు సూరోడ్ సెక్షన్ (పశ్చిమ తీరం లైను)లో కావేరిపై రెండవలైను డ్రాయింగు ప్రకారముగా మొత్తం పొడవు నెం CN 602/62 69'-4½" కల 22 స్పాన్లు ప్లేటు బారాదూలములు వేయుటకు, సరఫరాకై మరియు కట్టుటకు	9,38,000	18,760	20/-	పదహైదు నెలలు	5-9-62	5-9-62	10-9 62	10-9-62
2	పెరంబూరు క్యారేజీ వర్క్స్ (1) వీల్ అండ్ టైర్ షాపు 200 × 45 లకు, చేయదలచిన విస్తీర్ణపు పనికి (11) ట్రిమింగ్ షాపు 220' × 80' ఉపయోగమునకై పెయింట్ షాపునకు చేయదలచిన విస్తీర్ణపనికి సరఫరాకై మరియు కట్టుటకు కొత్తస్టీలుపని గట్టరింగు మరియు వాపసీరు క్రిందపనికి పైపులతో సహా	1,60,000	4,000	20/-	ఆరు నెలలు	5-9-62	5-9-62	10-9-62	10-9-62
3	వాల్టేరు-విజయవాడ సెక్షన్—కువి—పర్వపట్నంతోడ్డు మధ్య ట్రాక్ జంట మార్గముకై—మట్టిపని & పర్వీసు రోడ్లు (a) Ch 0 నుంచి 38 000 కువి (కలసి) నుండి గుల్లిపాడు (కలసి) రీడ్-1	3 39 200	8 480	10/-	తొమ్మిది నెలలు	1-9-62	1-9 62	5-9-62	5 9-62
	(b) Ch 38 000 నుంచి 77 000-గుల్లిపాడు (లేక) నుండి పర్వపట్నంతోడ్డు (కలసి) రీడ్ II	2,84,200	7,105	10/-	తొమ్మిది నెలలు	1-9-62	1-9-62	5-9-62	5-9-62
	చిన్నతరహా వంతెనల కట్టుటకు (కల్వర్టు రాతిజెల్లి, యిసుక మరియు పరుపు రాళ్లు మొదలగు సరఫరాకై								
	(c) Ch 0 నుంచి 38,000-రీడ్ I	1 94,000	4,850	10/-	తొమ్మిది నెలలు	4-9-62	4 9-62	7-9-62	7-9-62
	(d) Ch 38 000 నుంచి 77,000-రీడ్ II	1,34,000	3,350	10/-	ఆరు నెలలు	4-9-62	4-9-62	7-9-62	7-9-62
4	తిరువత్తియూర్—సుమ్మిడిపూండి మధ్య ట్రాక్ జంటమార్గముకై తిరువత్తియూర్ వర్క్ షాప్ మరియు డవుస్ బాపులు ఏర్పాటుకై (i) పాసింజరు ప్లాటుఫారములో కేలకని గలదు (ii) సూడ్సు లోడింగ్ క్యాంగ్ కట్టుటకై (iii) రెండు పాసింజరుదారులు కట్టుట (iv) ఒక 60 టీవర్గుల కిస్కుల్ కాబిన్ కట్టుట మరియు (V) సూడ్సు షెడ్ కట్టుట	55,200	1,380	10/-	ఆరు నెలలు	22-8-62	22-8-62	27-8-62	27-8-62
5	పెరంబూరు క్యారేజీ వర్క్స్ అభివృద్ధి పనులు (1) బాయిలర్ ప్లాటుఫారం (2) భోజ్యాక్ (3) లోడింగ్ ప్లాట్ ఫారం (4) ధోబీయార్డు మరియు (5) బిల్ ఆఫీసు కట్టుటకు భవనాలకు కావలసిన వస్తువులు సరఫరా చేయుట	13 900	348	10/-	ఆరు నెలలు	17-8 62	17-8-62	22-8-62	22-8-62

పైన తెలిపిన విధముగా ధరావత్తు సొమ్మును ముందుగా చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కు టౌన్, మద్రాసు 3 వారికి, ఆయా పనికి ఎదురుగా తెలిపిన తేదీలలో మ॥ 12 గంటలలోగా చెల్లించి, పొందిన రశీదును తప్పక టెండరుకు జతపర్చి పంపవలెను

టెండర్లు ఆయా పనికి యెదురుగా తెలిపిన తేదీలలో మ॥ 2 30 గంటలకు తెరవబడును

ప్రతి టెండరువెంట ఇన్కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు తప్పక జతపర్చి పంపవలెను ఇదివరకే పంపియున్నట్లయితే దేని పనికై అది పంపబడియున్నదో వివరముగా తెలియపర్చవలెను.

ఇతర వివరములు టెండరు ఫారములు కావలసినవారు చీఫ్ ఇంజనీర్/కన్స్ట్రక్షన్ దక్షిణ రైల్వే ఎగ్మూరు మద్రాసు-8 వారివద్దనుండి ఆయా పనికి యెదురుగా తెలిపిన తేదీలలో మ॥ 12 గంటలకు మంగళవారం నాడు ఫారము ఖరీదు క్రిందరు 10/- లు చీఫ్ క్యాషియర్ దక్షిణరైల్వే పార్కు టౌను, మద్రాసు-3. వారికిగాని లేక దక్షిణ రైల్వేమీది మరి యే స్టేషనూ రుసుగాని చెల్లించి పొందిన రశీదును దాఖలుచేసి పొందవలెను ఈ ఫారములు ఎంతగలవు మార్చబడదు పినికై చెల్లించిన సొమ్ము తిరుగుజమ రాదు టెండరుఫారముల సొమ్మును చీఫ్ ఇంజనీర్/కన్స్ట్రక్షన్ వారికి పంపిన అందుకొనరు.

ప్రేమ్‌జిత్ లాల్‌కు జెనీవా టెన్నిస్ ఛాంపియన్‌షిప్

జెనీవా, ఆగస్టు 6:

జెనీవాలో జరిగిన అంతర్జాతీయ లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌ను భారత యువ ఆటగాడు శ్రీ ప్రేమ్‌జిత్ లాల్ సాధించారు. నిన్న సింగిల్స్ ఫైనలులో శ్రీ లాల్ బ్రాజిల్ ఆటగాడు శ్రీ ఫెర్నాండెజ్ పై 6-3, 3-6, 6-4 గేములతో గెలుపొందారు

జంటలపోటీల ఫైనల్సులో శ్రీలాల్ శ్రీమతి పాలాకోట్టీలను (భారత్) శ్రీ బోడో (ఇటలీ) శ్రీ మూర రెక్ హెల్యారలు 6-2, 6-2 గేములతో ఓడించారు

శ్రీ అజిత్ భక్తవత్సలరెడ్డి

అఖిల భారత యువజన కాంగ్రెసు పక్షంగా హెలిసింకీలో జరుగుచున్న 8 వ ప్రపంచ యువజనోత్సవములలో పరిశీలకునిగా పాల్గొనుటకు పోలియట్ రష్యామీదుగా బయలు దేరివెళ్లారు

మలయాపై టెస్ట్ హాకీ భారత్ గెలుపు
3-2 గోలులు

కౌలాలంపూర్ ఆగస్టు 6: నేడు ఇక్కడ మెర్డెకా స్టేడియమ్‌లో జరిగిన మొదటి హాకీ టెస్ట్ పోటీలో భారత్, మలయాను 3 2 గోలులతో ఓడించింది

విరామ సమయానికి భారత్ 3 0 గోలుల ఆధిపత్యంతో నిలిచింది విరామానంతరం మలయాను ధాటికి తట్టుకోడమే ఘనమైనది

కటాబంజీలో ఫుట్ బాల్ పోటీలు

కటాబంజీ (ఒరిస్సా) ఆగస్టు 6 ఇక్కడి ఆర్మ్డ్ యూనిట్ రైల్వే ఇన్స్టిట్యూట్ గౌరవ కార్యదర్శి శ్రీ జి లక్ష్మయ్య క్రింది విధంగా తెల్పుతున్నారు

"అఖిలభారత ఫుట్‌బాల్ టోర్నమెంటు సెప్టెంబర్ 14 వ తేదీనుంచి యిక్కడ జరుగుతుంది

"ఎంట్రీలకు గడువు ఆగస్టు 25. మర్నాడు "డ్రా" వేస్తారు

"ఎంట్రీ రుసుం 20 రూపాయలు భోజనం వసతి ఉచితం"

అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలు
శ్రీ జయప్రకాష్‌కు శ్రీరసెల్ ఆహ్వానం

కలకత్తా ఆగస్టు 4 సెప్టెంబర్ 9 వ లండన్‌లో జరపనున్న అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలో పాల్గొనవలసిందిగా బ్రిటిష్ వేదాంతి, శ్రీ బెర్ట్రాండ్ రసెల్ సర్ ఎడ్వర్డ్ బాయకుడు, శ్రీ జయప్రకాష్ నారాయణ్‌ను ఆహ్వానించినట్లు సర్వోదయ ప్రెస్ కీర్సు నేడిచట ప్రకటించింది

శ్రీ నారాయణ్ ఈ ఆహ్వానాన్ని బహుశా అంగీకరించగలరని ప్రకటన తెల్పింది

శ్రీ నారాయణ్ ప్రస్తుతం లండన్‌లో ప్రపంచ శాంతిసేన కౌన్సిల్ సమావేశంలో పాల్గొంటున్నారు వారు భారతకు తిరిగి రావలసిన తరువాత తిరిగి వస్తారని అనుకుంటున్నారు

గ్రామ పంచాయితీ ఎన్నికల కొట్లాట
4 గురికి గాయాలు

గయ, ఆగస్టు 6 క్రిందటివారం గయ జిల్లాలో జరిగిన పెక్కు గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంలో సంఘర్షణలు జరిగినట్లు ఇదివరకే చేరిన అధికార వార్తలు తెల్పుతున్నాయి

గత గురువారం మదన్ బిఘా గ్రామంలో పోలింగ్ బూత్ సమీపంలో జరిగిన సంఘర్షణలో ఒకరు తుపాకీ కాల్పులతో గాయపడ్డారు వారి పరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే వున్నట్లు తెలుస్తున్నది

కొహబాబాదేలో జరిగిన ఎన్నికల సంఘర్షణలో కాల్పులతో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు.

దేశీయ వైద్యంపై ప్రజల విశ్వాసం
సన్నగిల్లిందని మద్రాసు ఆరోగ్య మంత్రిణి భావం

మద్రాసు, జూలై 28: సిద్ధ ఆయుర్వేదానికి వైద్యాల శిక్షణ యోగ్యత ఎలా చేయాలి అని ద్వారకానాథ్ కమిటీ మెహతా కమిటీ సూచనలతోనూ మద్రాసు ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మద్రాసు శాసనసభలో ఆరోగ్య మంత్రిణి శ్రీమతి జోతి వెంకటాచలం చెప్పారు వారే రాసిన ప్రజలలో దేశీయ వైద్యంపై విశ్వాసం సన్నగిల్లుతున్నదని అనేక ఉద్గ్రంథాలు వాస్తు గ్రాడ్యుయేట్ డాక్టరీలకు యిప్పటికే అలవెన్సులు పెంచి వున్నామని యిక పెంచలేమని అనే అన్నారు

దేశీయ వైద్య విధానం బిల్లు
మద్రాసు ప్రవేశపెడుతుందని ఆరోగ్యమంత్రి హామీ

మద్రాసు ఆగస్టు 6 దేశీయ వైద్య విధానాలకు చెందిన బిల్లు ఒకటి ప్రస్తుతం తయారవుతున్నదని దీనిని త్వరలో శాసనసభలో ప్రవేశపెడతామని మద్రాసు ఆరోగ్య మంత్రి నిన్న చెప్పారు దేశీయ వైద్య విద్యను బోధించే ప్రత్యేక కళాశాల విషయం ఆలోచిస్తున్నామని శ్రీమతి జ్యోతి వెంకటాచలం యువజనీ మంగుల గ్రామసభ ప్రశ్నకు సమాధానం చెప్పారు ఈ సమాధాన



కామన్వెల్తు సమస్యలు చాలావాటి పైసమాధానం

బ్రస్సెల్స్ చర్చలలో సాధించిన దానిపై బ్రిటిష్ మంత్రి హీత్ ప్రకటన

లండన్ ఆగస్టు 6:

యూరోపియన్ సమష్టి విషయంలో బ్రిటన్ ప్రవేశంగురించి తాము బ్రస్సెల్స్‌లో గత నాలుగురోజులూ సాగించిన సంప్రతింపు వల్ల కామన్వెల్తు దేశాలకు సంబంధించిన అనేక విషయాలలో చాలావరకూ సమాధానం కుదిరిందనీ, సంప్రతింపుల పర్యవసానం ఏవిధంగా వుండేదీ స్థూలంగా గోచరించే స్థితికి వచ్చామనీ శ్రీ ఎడ్వర్డ్ హీత్ అన్నారు.

బ్రిటన్ ప్రతిపక్షం ఆ సంప్రతింపులలో పాలు పంచుకోవటానికి అవి వాయిదాపడటంతో తే స్వదేశం తిరిగివచ్చిన శ్రీ హీత్ ఇంకా ఇట్లా అన్నారు సంప్రతింపులు వాయిదాపడేందువల్ల పెచ్చెపెల జరగవలసివున్న కామన్వెల్తు ప్రధానుల సమావేశం వాయిదా పడవలసిన అవసరం లేదు ఈ సంప్రతింపులు త్వరగా తెమిలేవికావనీ సంక్షేమయినవనీ మొదటి నుంచీ నేను చెబుతూనే వున్నాను.

అవసరమైతే ఈ సంప్రతింపులు ఈలోగా ముగిస్తే ఒడంబడిక స్థూలస్వరూపాన్ని ప్రధానుల సమావేశం ముందు ఉంచవచ్చునని బ్రిటన్ భావించింది. ఇప్పుడు అది సాధ్యం కాకపోయినా, ప్రధానుల సమావేశం వాయిదా పడవక్కరలేదని శ్రీ హీత్ అభిప్రాయం.

శ్రీ హీత్ ఇంకా ఇట్లా అన్నారు కెనడా ఆస్ట్రేలియా న్యూజీలాండ్‌ల విదేశీవ్యవహారాలకు సంబంధించిన విషయాలలో మా ప్రమేయం ఉన్నప్పటికీ లేదా కనీసం పరిమితిస్థాయిలో ఒప్పందాలు చేసుకోవటానికి సంబంధించిన ఎత్తుకు పైఎత్తులలో, అమాంతంగా వుంటున్న విస్ఫోటనం మెరుగుపర్చుకోవటానికి విషయంలో అలాంటి చిక్కులు వచ్చినప్పుడు ప్రతిపాదనలపైనా మేము ఎంతో కొంతే ముందుకు వెళ్ళగలిగాము అలాగే ఇందులో సంబంధించిన పక్షాలు పరస్పరం కలవవలసిందే కాని చర్చ ముగిసిన తర్వాతే ఆర్థిక, వ్యవసాయిక సంబంధాల దృష్ట్యా ఇదంతా జాగ్రత్తగా పరిశీలించబడవలసి ఉన్నది ప్రతినిధి భావించటం కేవలం అది జరగలేదు.

కామన్వెల్తు ఆర్థిక దేశాలలో ఇప్పటికీ ఆ ఖర్చు పర్చినవి ఇండియా దీవులలోనికి ప్రతిపాదనలు కోరితే వాటికి సవిస్తర నివేదికలో బంధంలేకుండా ఏర్పాటు జరిగాయి.

శ్రీ హీత్ ఈ గొప్పే అవంతిరం పరాపరి ప్రధాని మాక్మిలన్‌ను కలుసుకొని బ్రస్సెల్స్ సంప్రతింపుల వైఖరి వివరించేందుకు చెక్కర్స్ వెళ్ళారు.

రాజకీయాలనుండి మతాన్ని వేరుపర్చరాదు

జమైత్-ఇ-ఇస్లామీ ప్రతినిధుల ఉద్దేశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 4: మతాన్ని రాజకీయాలనుండి విడదీయరాదనీ, రాజకీయాలలోని దోషాలను మతమే నివారించగలదనీ, అట్టి ప్రభుత్వం ఏర్పడితే జాతీయసమైక్యత దానంతటదే ఏర్పడుతుందనీ జమైత్ ఇస్లామీ ప్రతినిధుల బృందం శ్రీ జాకీర్ హుసేన్, శ్రీ నిత్యానంద్ యూసఫ్ నేడు పత్రికాధిపతులతో అన్నారు.

సంఘం ప్రస్తుత వరుసమహాసభలు నేటితో ముగిసింది తిరిగి ఆగస్టు 21 న నేడు సమావేశమవుతుంది.

ఖురాన్ పవిత్ర గ్రంథంలో కొన్ని ప్రాథమికసూత్రాలు పొందుపరచబడివున్నాయనీ వాటిని ఆధారపడివుండాలనీ వారు తెల్పారు.

ఘర్షణలకు దారితీసే మతపరమైన సమస్యలు ఏర్పడినప్పుడు ఘర్షణ ధర్మాలతో రాజకీయరీతిలో పరిష్కారం కలదని వారు తెల్పారు.

ఇప్పటికీ ఇండియా దీవులలో ఇతర ప్రదేశాలలో కోరితే వాటికి సవిస్తర నివేదికలు బంధంలేకుండా ఏర్పాటు జరిగాయి.

రష్యా అణ్వస్త్ర పరీక్షలు

జపాన్, అమెరికా, బ్రిటన్‌లలో నిరసన

టోకియో ఆగస్టు 6: ఇక్కడ జరుగుతున్న ఎనిమిదవ అణ్వస్త్రవిస్ఫోటన సంబంధ సోవియెట్ రష్యా తిరిగి అణ్వాయుధ పరీక్షలను ప్రారంభించడంపట్ల విరసవ్యక్త పరచింది.

అమెరికా రష్యాలచే అణ్వస్త్ర పరీక్షలను ఆపుచేయించాలని మహా భిక్షువు అధ్యక్షుడు శ్రీ కేరూయామాయి వక్కాణించారు.

వాషింగ్టన్‌లో విదేశాంగశాఖ ప్రతినిధి విలేఖరులతో మాట్లాడుతూ రష్యా అణ్వాస్త్ర పరీక్షలకు ఉపక్రమించడం విచారకరమన్నారు.

పరీక్షానిషేధ ఒప్పందం విషయమై అమెరికా కొత్త ప్రతిపాదనలు రూపొందించిన సమయంలో రష్యా ఇటువంటి చర్య తీసుకోవడం శోచనీయమనీ జెనీవా సంప్రతింపుల ప్రతిఘటనలతో చర్చించేందుకు అమెరికా యిప్పటికే సిద్ధమవుతున్నదనీ వారు తెల్పారు.

రష్యా పన్నాగాలు గురించి ముందే తెలుసుకొనటానికి ఈ పరీక్షలు దూరాన్నే లోని పాశ్చాత్య పైన్ ప్రదేశాలకు ఆశ్చర్యం కలిగించలేదు.

లండన్‌లో అణ్వస్త్రవిస్ఫోటన ప్రచారకులు గాలిపటాలతో సోరింగ్ ఔట్ పరీక్షలకు విరసవ్యక్తం చేశారు.

పార్లమెంటులోని వివిధపక్షాలకు చెందిన ప్రముఖ వాగ్మీలను ప్రధాని మెక్మిలన్ నేడు పరిచయం చేశారు. పరిహార్దు పరిస్థితిని చర్చించారు. పి ఎస్ పి, జనసంఘం నాయకులు లడాఖ్ పరిస్థితిపై ప్రత్యేకంగా పార్లమెంటు సమావేశం జరగాలని ప్రతిపాదించినందున ప్రత్యామ్నాయంగా ఈ నాయకుల గోష్ఠిని మెక్మిలన్ ఏర్పాటుచేశారు (వరుసగా) ఫ్రాంక్ అంథోనీ, పశ్చిమబంగాల్ గంగాశరణ్ శర్మ, ఎస్ ఎం ద్వివేదీ, వాజ్‌పాయ్, శ్రీమతి లేలు దక్షకర్తి, గోవిందన్ నాయర్, జేవీ, (కింగవరపు) బిహారీ బాజ్‌పాయ్, బిపిన్ చంద్ర శేఠ్, హరికిషన్ మెహతా, మహారాజకుమార్ సింగ్ (బిహార్) యు ఎం త్రివేది, మహమ్మద్ ఇస్మాయిల్ (భోజనాలను చిత్రంలో చూడవచ్చు)



రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఇటలీ రాయబారి వెంకటరామన్ వెళ్ళినప్పుడు మేయర్ శ్రీ కృష్ణయ్యరి పుష్పగుచ్ఛాన్ని, దానితో టు అందచేస్తున్న ప్రతిమను బహూకరించారు

ఆంధ్ర బి టెక్ ఫలితాలు

వాల్తేరు ఆగస్టు 6: శ్రీకాకుళం మేనెలలో జరిగిన బి టెక్ (కెమికల్ ఇంజనీరింగ్) పరీక్షలో ఈదిగువవారు ఉత్తీర్ణులైనారు

158 159 161 162 163 164 169 172 174 175

ప్రథమశ్రేణి 154 155 156 157 160 167 169 170 171 178 180 181

ద్వితీయశ్రేణి వ్యవగ లేదు

తృతీయశ్రేణి 165 166 177 179

రాయబారి కార్యాలయంముందు చేరిన సోవియెట్ పరీక్షలకు విరసవ్యక్తం తెలిపారు

"నాయకత్వం చెబట్టడానికి యువకులు వెనుకాడరాదు"

కలెక్టర్ రామ్ కె వేపా ఉద్బోధ

కాకినాడలో ప్రథమ యువజన శిక్షణ శిబిరం ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

కాకినాడ ఆగస్టు 8 ప్రణాళికా కార్యక్రమాలవల్ల గ్రామాల అభివృద్ధి ఎత్తుకొల అమలులోకు పాలాపేట్లు ప్రజలలో ఉత్సాహం కలిగించేందుకు గ్రామీణులలో పరిపక్వ నాయకత్వం మనకివ్వడానికి జిల్లా కలెక్టరు డా॥ రామ్ కె వేపా మన్నన్ కిక్కడ నొక్కి వక్కాణించారు.

పామర్రు గ్రామ పరిసరాల శిక్షణ కేంద్రం ఆధ్వర్యమున యువజన నాయకత్వశిక్షణ నిమిత్తం గ్రామాలకు ఏర్పాటుచేయబడిన ప్రథమ ప్రాంతీయశిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ డా॥ రామ్ కె వేపా యిలా అన్నారు.

యువకులలో యిప్పుడు మరో రకమైన నాయకత్వాన్ని కల్పించడం చాలా అవసరం ప్రస్తుతం గ్రామాలలో నిరక్షరాస్యత కలిగిన యువజన నాయకత్వంలో పామర్రు శిక్షణ ఒకానొకటి అంతే మయ్యాయనే భావంతో పనిచేయడం కొరవడివి గాంధీజీ కల్పించిన నాయకత్వంలో యీ రెండు లక్షణాలు బాగావుండేవి ఈ ప్రదేశం శిక్షణ శిబిరములో శిక్షణ పొందేవారు తమ తమ గ్రామాలకు తిరిగివెళ్ళిన తరువాత తమ తమ గ్రామాలలో ఉత్సాహం ఆకులతో కృషిచేయాలని కోరుకు గృహాలంకరణాది గృహకృత్యాలలో గ్రామీణ స్త్రీలకు యిక్కడ శిక్షణపొందుతున్న యువకులు అదనపు గ్రామ పుండాలని పలుగా యిస్తూ గ్రామీణ స్త్రీ జనంతో కలిసిమెలిసి జీవించి సహకారం ఆగ్రహజీవన తెలిసేట్లు పనుచుకోవలని విజ్ఞప్తి చేశారు.

ప్రిన్సిపాల్ శ్రీ శాలకు బహుమతులు శిక్షణకొచ్చిన యువకులను ఆహ్వానిస్తూ స్వాగతోపన్యాసం చదివారు గృహనిర్మాణ కార్యాలయ విభాగం ప్రధాన పాధ్యాయిని కుమారి పి శాలమ్మ వందన సమర్పణ చేశారు.

జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ టి త్రియంబకం సమితి ఓడిపోయిన కొన్ని సమితుల అధ్యక్షులు ఈ విధంగా పాల్గొనడం ఆశ్చర్యకరం.

వివిధ ప్రాంతాలకు చెందిన రకరకాల యువకులతోసహా 49 మంది యువకులు శిక్షణ శిబిరంలో చేరారు.

కొని నాయకత్వాన్ని చేబట్టేందుకు యువకులు వెనుకాడరాదు.

అమెరికా అధ్యక్షుడు కెనెడీ యువకులకు జీవితాయకత్వాన్ని చేబట్టేందుకు ఆయన వెనుకాడలేదు నాయకత్వ మెప్పుడూ కొరవడరాదు వయోవృద్ధులైన నాయకులు గతించినప్పుడు యువకులు వారిస్థానాన్ని ఆక్రమించాలి.

గ్రామీణ ప్రజల సమగ్రత్వాన్ని మార్చేందుకు యిక్కడ శిక్షణ పొందుతున్న యువకులు తమ తమ గ్రామాలలో కృషి చేయాలని కోరుతున్నాను.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీమతి చంద్రవేపా అధ్యక్షత వహించారు ప్రిన్సిపాల్ శ్రీ టి పి శాలు బహుమతులు తమ ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి కలెక్టరుకు పుష్పగుచ్ఛం చేర్చారు అంతకుముందు శ్రీమతి చంద్రవేపా శిక్షణ పొందుతున్న స్త్రీలతో గ్రామీణ ప్రజలకు ఉపన్యాసం చేశారు.

శ్రీమతి చంద్రవేపా అధ్యక్షోపన్యాసం మిస్తూ సమభావత నిర్మాణానికి శిక్షణపొందుతున్న యువకులు తమ తమ గ్రామాలలో ఉత్సాహం ఆకులతో కృషిచేయాలని కోరారు గృహాలంకరణాది గృహకృత్యాలలో గ్రామీణ స్త్రీలకు యిక్కడ శిక్షణపొందుతున్న యువకులుఅదనపు గ్రామ పుండాలని పలుగా యిస్తూ గ్రామీణ స్త్రీ జనంతో కలిసిమెలిసి జీవించి సహకారం ఆగ్రహజీవన తెలిసేట్లు పనుచుకోవలని విజ్ఞప్తి చేశారు.

అపోలోలాంటి ఉపగ్రహ రాకెట్లు లఘుపరిశ్రమలే ఉత్తమం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సలహా

హైదరాబాద్, ఆగస్టు 4

ఈనాడు మనకు కావలసింది లఘుపరిశ్రమలని అనూహ్యపథ్యూడాలో లఘు పరిశ్రమల విస్తరణ శిక్షణ కేంద్రమును ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు ఆయన శిక్షణకేంద్ర భవనాలకు శంకుస్థాపన కూడా చేశారు.

శిక్షణ పరిశోధన సేవా కార్యక్రమాలద్వారా లఘుపరిశ్రమలను ప్రోత్సహించటకు ఈ సంస్థ ఏర్పాటయింది నేడు ప్రారంభమైన ఈ సంస్థలో వివిధ రకాలకు చెందిన అభివృద్ధి డెరెక్టరు సహా 80 మంది శిక్షణ పొందుతున్నారు పారిశ్రామిక కుటీర పరిశ్రమల సమగ్ర వాగ్ధ పరిశ్రమలను విస్తరించేందుకు పంజాబ్‌లో కూడా పరిశ్రమలు, లఘు పరిశ్రమలు జాతీయ పుస్తకాయి భారీ పరిశ్రమలకంటే జనభా కేంద్రీకృతమై తత్ఫలితముగా అనేక క్లిష్ట సమస్యలు పుట్టిన్నమాతుమన్నాయి పరిశ్రమలను వికేంద్రీకరించడమే ఈ సమస్యకు పరిష్కార మార్గము ఈ సంస్థ దేశములో పరిశ్రమల స్థాపనలో అదనపు విజ్ఞానమును పెంపొందిస్తుందని ఆశిస్తున్నాను."

ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య పరిశ్రమల యుక్త కార్యదర్శి శ్రీ కె వెంకటాచలం హ్యాండిక్రాఫ్ట్స్ పథకాలను వివరించారు పథకాలను వివరించారు పథకాలను వివరించారు ప్రిన్సిపాల్ డెరెక్టరు శ్రీ ఎ డి జోహరా వందన సమర్పణ చేశారు.

కొని పోవాలని నా అభిప్రాయం అంటే భారీ పరిశ్రమలకు వ్యతిరేకమని అనకోవద్దు కొన్ని రంగాలలో భారీ పరిశ్రమలు అవసరమున్నది భారతదేశంలో పెద్దదేశంలో లక్షలాది నిరుద్యోగులకు భారీ పరిశ్రమలద్వారా ఉపాధి కలుగుతుంది కాబట్టి లఘు పరిశ్రమలవల్ల అనేకమందికి ఉద్యోగము లభించడమేగాక, తీరిక సమయం యోగ్యమైనది మహాత్మా గాంధీ కుటీర పరిశ్రమల సమగ్ర వాగ్ధ పరిశ్రమలను విస్తరించాలని విగ్యభక్తి వినియోగ మద్వారా కుటీర పరిశ్రమలను విస్తరించాలని చెప్పారు.

పంజాబ్‌లో కూడా పరిశ్రమలు, లఘు పరిశ్రమలు జాతీయ పుస్తకాయి భారీ పరిశ్రమలకంటే జనభా కేంద్రీకృతమై తత్ఫలితముగా అనేక క్లిష్ట సమస్యలు పుట్టిన్నమాతుమన్నాయి పరిశ్రమలను వికేంద్రీకరించడమే ఈ సమస్యకు పరిష్కార మార్గము ఈ సంస్థ దేశములో పరిశ్రమల స్థాపనలో అదనపు విజ్ఞానమును పెంపొందిస్తుందని ఆశిస్తున్నాను."

రాజకీయాలనుండి మతాన్ని వేరుపర్చరాదు

జమైత్-ఇ-ఇస్లామీ ప్రతినిధుల ఉద్దేశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 4: మతాన్ని రాజకీయాలనుండి విడదీయరాదనీ, రాజకీయాలలోని దోషాలను మతమే నివారించగలదనీ, అట్టి ప్రభుత్వం ఏర్పడితే జాతీయసమైక్యత దానంతటదే ఏర్పడుతుందనీ జమైత్ ఇస్లామీ ప్రతినిధుల బృందం శ్రీ జాకీర్ హుసేన్, శ్రీ నిత్యానంద్ యూసఫ్ నేడు పత్రికాధిపతులతో అన్నారు.

సంఘం ప్రస్తుత వరుసమహాసభలు నేటితో ముగిసింది తిరిగి ఆగస్టు 21 న నేడు సమావేశమవుతుంది.

ఖురాన్ పవిత్ర గ్రంథంలో కొన్ని ప్రాథమికసూత్రాలు పొందుపరచబడివున్నాయనీ వాటిని ఆధారపడివుండాలనీ వారు తెల్పారు.

ఘర్షణలకు దారితీసే మతపరమైన సమస్యలు ఏర్పడినప్పుడు ఘర్షణ ధర్మాలతో రాజకీయరీతిలో పరిష్కారం కలదని వారు తెల్పారు.

ఇప్పటికీ ఇండియా దీవులలో ఇతర ప్రదేశాలలో కోరితే వాటికి సవిస్తర నివేదికలు బంధంలేకుండా ఏర్పాటు జరిగాయి.

గోవా డయ్యా డామన్ల నామినేటు సభ్యులు

లోక్‌సభలో ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 6: లోక్‌సభకు గోవా డయ్యా డామన్‌ల నుంచి నామినేట్ చేసిన సభ్యులు యిరువురూ ప్రమాణ స్వీకారం చేశారు.

డా॥ ఆంటోనియో లోబో డా॥ పి డి గైతోండేలు గోవా డయ్యా డామన్‌ల లోక్‌సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

విరేచనము క్రమంగా లేనప్పుడు



లాక్సిల్ వాడండి

చాకలేట్ మాదిరి చక్కగా రుచిగా వుండు విరేచన ఔషధము

బెంగాల్ కెమికల్ కలకత్తా బొంబాయి కాన్పూర్

మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు

M/s ఆర్ ఎల్ గౌండర్ & కో, 59, బందర్ వీధి మద్రాసు

ఆంధ్ర స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు M/s. సత్యనారాయణ ఫార్మసీ, కమ్మరి వీధి విజయవాడ-1 & విజయనగరం

తీపిరి తిరగనీయకుండా బాధించే పోడి

దగ్గుకు

త్వరితమైన, నిశ్చయమైన గృహస్థ నివారిణి

Alembic గ్లైకోడిన్

టెర్పేవసొకా

GTV 7338 EVEREST

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసే సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి పి మెగ్నీసియా మాగ్మా యూ ఎస్ పి క్రీం ఆఫ్ మెగ్నీసియా బి పి మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు దానికి ఏపేరు పెట్టినా అసలు పదార్థము ఒక్కటే ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విధించిన కఠిన సూత్రాలను ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది వ్యాపార సరళికొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుటగాని హెచ్చుటగాని జరుగదు దానిని తయారుచేయు వారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది

కాని వారుకిదారువి మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామము వకు ముఖ్యత ఏర్పడుతుంది ఏమంటే ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి విజయితిని గూర్చి వారుకదారువికి వలనన హామీ విస్తుంది అందు వలనే లెక్కకు మిక్కుటమగు వారుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి స్వచ్ఛతలోను పవిత్రతనములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక అన్నిటి కన్న మిన్నగ తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏకై ఎండ్రకు పైగా గడించిన అనుభవము దీని నంటియుండుట తటస్థించినది

మార్టిన్ అండ్ హారిస్ ప్రైవేట్ లిమిటెడ్, మర్చంట్ చైంబర్స్ బిల్డింగ్స్ లాల్ బజారు కలకత్తా 1

పాప్లిన్‌లు షర్టింగులు

మెర్సిరైజ్డ్ దోవతులు

ప్రింటెడ్ వాయిల్సు

మరియు లాన్స్

రైపూరు మిల్సు లిమిటెడ్ అహమదాబాద్

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్ నామ సం॥ శ్రావణ శు॥ షష్ఠి 1962 సం॥ ఆగస్టు 7 మంగళవారం మం॥ షష్ఠి ఉ 6 31 చిత్ర వ 2 25 వర్జ్యం రా 8 36 ల 10 22 తు॥ సప్తమి ఆగస్టు 8 బుధవారం మం॥ సప్తమి వ 8 34॥ స్వాతి వ 4 55 వర్జ్యం రా 10 59 ల 12-43 తు

ఆంధ్రపత్రిక

ఒకరుకలయవి యొకరింపివి
పరవర ఉపకియము తన మన ఉపకగు జా
తీరుంతు పని పేయుటకి
పరాయణము పరమధర్మవశముల్ శిల్పన్ య
(మహాభారతము)

శ్రీ శుభకృత్ నామ సం॥ శ్రావణ శు॥ షష్ఠి
మంగళవారం

శిస్తు బిల్లు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ (ప్రతిపక్షాల వారు నిష్క్రమించిన అనంతరం) అదనపు భూమి శిస్తు బిల్లును 'ఏకగ్రీవంగా' ఆమోదించింది. ఈ శిస్తు బిల్లువల్ల కల్గే నష్టాలను కష్టాలను గురించి ప్రతిపక్షాలవారు నెత్తిన నోరుపెట్టి కొనివిన్నపాలు చేసుకున్నారు. అట్లాగే రైతులు సభలద్వారా, రాయబారాలద్వారా, ప్రదర్శనలద్వారా ప్రభుత్వానికి ఈ బిల్లు శాసనం అయితే తమ పని పస్తేనవి విజ్ఞప్తులు చేసుకున్నారు. ప్రభుత్వం వారి మొర ఆలకించలేదు, రైతుఅంటే తనకువున్న ఔదాసీన్యమంతా వ్యక్తపరిచింది.

ఈ బిల్లువల్ల కలిగే మేలు ఏమిటో భగవంతుడికి మాత్రమే తెలియాలి. ఎందుచేతనంటే ప్రభుత్వానికి ఈ బిల్లు శాసనం అయి ఎట్లా పనిచేసుందో తెలియకుండా వుంది. తగినంత సమాధానం దగ్గర లేకుండా చేసిన శాసనం అవడంచేత ఇది విపరీత విపరిణామాలకు దారితీసుందని ప్రతిపక్షాల వారు వాదించగా, రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి కూడ ఆవాదాన్ని కొంతవరకు ఆమోదించడంవల్ల (వీరు ముందు ఆమోదించలేదు) ఈ విషయం వ్యక్తం అవుతున్నది. బిల్లు సెలెక్టు కమిటీ దశలో వుండగా పడిచిన తతంగం ఏమిటో ఇప్పటికి పూర్తిగా బయటికి వచ్చింది. ముఖ్యంగా భూమితరాల నిర్ణయం విషయంలో ప్రభుత్వం "కానివాని సూతగొని కానివాడు" చరించిన విధంగా చరిస్తున్నదని రెవిన్యూ మంత్రి ప్రసంగం వల్లనే వ్యక్తం అవుతున్నది. మరిశిస్తువిధింపునిర్ణయం విషయంలో ఈ "తరాల" నిర్ణయం ముఖ్యమైంది. ఆ పనిని ఇప్పుడు తలపెడితే అసలు కార్యక్రమం సాగనుగనుక ఆ విషయమై ఎట్టి నిర్మాణాత్మకమైన సూచనను ప్రభుత్వం పాటించదలచుకోలేదని కూడ రెవిన్యూ మంత్రి ప్రసంగంవల్ల వ్యక్తం అవుతున్నది. అంటే అర్థం ఏమిటి? ఈ శాసనం నిరంకుశమైనది, శాస్త్రీయమైంది కాదు అన్ని విషయాలు తెలుసుకున్నతర్వాత అసలు జరపడం ఇక్కడ లేదు. ఇది న్యాయమా? న్యాయం కాదని ప్రభుత్వ వర్గాలవారు కూడా చాలామంది భావిస్తున్నారు. ముఖ్యంగా రెవిన్యూ మంత్రికూడా ఈ శాసనం వల్ల కొన్నిసందర్భాలలో పన్ను మూడురెట్లు పెరుగుతుందని, శివారు భూములకు, మునకలేలలకు బాధకల్గుతుందని ఆమోదిస్తున్నారంటే అర్థం ఈ బిల్లు కొంతవరకు వారి దృష్టిలో కూడా న్యాయంగాను, ధర్మంగాను లేదనే ఊహించాలికదా? ఇక క్షితితాలవారు ప్రజలు విన్నవించుకుంటున్న ప్రకారం చూసే ఈ శాసనంవల్ల ఇంతకంటే పెద్ద దెబ్బే తగులుతుందని అర్థమవుతుంది. ఎందుచేతనంటే ఇక్కడ ఈ బిల్లులో తరాలునిర్ణయించడంద్వారా నేమి, నీటి వసర్ల నిర్వచనాలకేమి, ఇంకా ఇట్టివే అయిన ఇతర ముఖ్య విషయాలలో నేమి ప్రభుత్వం నిరాధారంగా వ్యవహరించి నందువల్ల అశాస్త్రీయంగా వ్యవహరించి నందువల్ల, చవిటి భూములను మేలిభూములను ఒకటోద్ధతి లోకి తెస్తున్నందువల్ల ఈ శిస్తువల్ల జరిగే అన్యాయం మంత్రి ఊహిస్తున్న దానికంటే అధికంగానే ఫుంటుందని వేరుగా చెప్పనవసరం లేదు.

ఇప్పుడు ఈ స్థితిలో కూడా రెవిన్యూమంత్రి విమర్శకులకు ఇచ్చిన సమాధానం అశాస్త్రీయంగాను, అర్థరహితంగానూ వుంది. ఒకసందర్భంలో ఆయన పంటలవల్ల ఆదాయం 1950-51 లో 400 కోట్లుగా వున్నది 1960 61 నాటికి 600 కోట్లు అయిందన్నారు. అంతటితో ఆగితే బాగానేవుండేది. కాని ఎట్లా అయిందని కూడ ఆయన ప్రశ్నించారు. ఇందులో కొంత భాగం పంటల దిగుబడి పెరగడంవల్ల అయినట్లు అంగీకరించినా అంతా అదేవిధంగా పెరిగిందనడానికి ఎక్కడా అవకాశం లేదు. ఇందులో అధికభాగం డబ్బువిలువ కడిపోవడంవల్ల చెలామణి ద్రవ్యం అధికం కావడంవల్ల (అంటే ద్రవ్యోల్బణంవల్ల) పెరిగింది. అంతకన్నా శాస్త్రీయమైన జవాబు దీనికి ఇంకొకటి లేదు. అందువల్ల రెవిన్యూమంత్రిగాని, ప్రభుత్వంగాని ఈ ఆదాయపు పెరుగుదల చూపించి పన్నులను పెంచడాన్ని సమర్థించి లాభంలేదు.

అదీగాక రెవిన్యూమంత్రి ఇచ్చిన లెక్కలప్రకారమే 10 సంవత్సరాలలో వ్యవసాయ ఫలసాయాలవల్ల ఆదాయం 200 కోట్లు పెరిగింది, అంటే 1950 51 లో కన్నా 50% మాత్రమే ఈ ఆదాయం పెరిగిందన్నమాట. అటువంటి సందర్భంలో భూమిశిస్తు 300% పెంచడం న్యాయం ధర్మం అవుతుందా?

అదీగాక ఈ పన్నుభారం అధికంగా 1-5 ఎకరాలమధ్య భూములు వున్నన్నకారు రైతుజనం మీద పడుతుంది. ప్రణాళికలవల్ల కల్గిన లాభాలు ఒకరిసొమ్ము అయితే, నష్టాలు మాత్రమే తమసొమ్ము అయిన జనం వీరు వీరిమీద ఈభారం అధికం అవుతుందని అధికారులు కూడ ఆమోదిస్తున్నారు. కాని దీనివల్ల కలిగే ఫలితాన్ని మాత్రమే వారు ఆలోచించలేదు. పన్నువేస్తే కట్టక ఏమిచేస్తారనే దృష్టేతప్ప మానవకోణంగా ఎంత వైక్లిష్యాన్ని ఆ రైతులు భరిస్తారో, ఎట్లా నిరుత్సాహపడతారో, అందువల్ల కలిగే ఫలితాలు ఏమిటో వీరు ఆలోచించుకోలేదు. ప్రత్యక్ష సంకాలను విధించే సందర్భంలో అనుసరించవలసిన సూత్రాలను కూడా ప్రభుత్వం ఇక్కడ పూర్తిగా వదలివేసింది.

ఇక్కడ ఇంకోవిషయాన్ని కూడా గమనించవలసివుంది. రాష్ట్రంలో భూములకు కనిష్ఠ గరిష్ఠపరిమితులను నిర్ణయించినప్పుడు, రైతుకుటుంబానికి (అంటే 5 గురు సభ్యులుగల కుటుంబానికి) రు 150 వెలసరి ఆదాయం అంచనావేసి కనిష్ఠపరిమితిని నిర్ణయించారు. అప్పుడు పన్నులు మొదలైన నాటినన్నింటిని దృష్టిలో పెట్టుకొని, ఈ నిర్ణయం చేయడం జరిగింది. ఇప్పుడు ఈ పన్నును దాదాపు 300% పెంచుతూవున్నందువల్ల అప్పుడు చేసిన ఆ ఏర్పాటు వృథా అయిపోవడమేగాక కుటుంబ పరిమితి భూమినిర్ణయం ఇప్పుడు ఇందువల్ల అశాస్త్రీయం, న్యాయరహితం అయిపోతున్నది. అందుకే శ్రీ విశ్వనాథం వంటి వారు కుటుంబ పరిమితి భూమిని ఈ పన్ను హెచ్చింపునుంచి మినహాయించ వలసిందని కోరారు. కాని ప్రభుత్వానికి తక్కిన విషయాలు విజ్ఞప్తులూ ఏమీ చెవిపట్టనట్లే ఈ విజ్ఞప్తీ పట్టలేదు.

ఇట్లా అక్రమమైన ఈ బిల్లు ఇష్టం ప్రతిపక్షాల సభ్యులులేని శాసనసభ ఆమోదంచేత శాసనంగా రూపు పొందుతున్నది. అసలు ఈబిల్లు రాజ్యాంగ విరుద్ధంఅన్న వాదనలుకూడా మధ్యేమధ్యే విన్పించాయి. దీనిని కూలంకషంగా ఆలోచించకుండా ప్రజలకు ఊర్పుతీసుకునే వ్యవధి ఇవ్వకుండా తొందరపాటు ప్రదర్శించి సాహసంతో అమలు జరపడానికి పూనిక సహించడం చేయరాని పనిమాత్రే అవుతుంది. ఇందువల్ల ఎట్టి విపరీతాలు ఏర్పడగలవో ఎవరూ చెప్పలేరు. ప్రజలకు ఇష్టంలేని, ప్రతిపక్షాలు పూర్తిగా తిరస్కరించిన బిల్లును తిరుమార్పు చేయకుండా శాసనం చేయడంలో రాజనీతిగాని, ఔదార్యం గాని ఉన్నదని ఎవ్వరూ అనలేరు. బిల్లును శాసనసభ ఆమోదించింది గనుక (ఇంకా రిపతు ఆమోదించాలి) ఇక మేము ఏమీ చేయలేమని మంత్రులు అనవచ్చు. అంతేగాక ఇందులో కష్టాలు నష్టాలుపుంటే తర్వాత - సర్దుబాట్లు చేసుకోవచ్చునని కూడా హామీ ఇయ్యవచ్చు. 1958 లో శాసనసభ హెచ్చిస్తున్నప్పుడు అప్పటి ఆర్థికమంత్రి ఇది తాత్కాలికమే నని దానిని ఒకసంవత్సరంలో లగించివేస్తామని అన్నారు. కాని అది జరగలేదు. పైగా ఇంకా సెస్సులని, సర్‌చార్జీలని అధికం అయినాయి. అంధవల్ల ఈ హామీలను నమ్మడం ఎట్లా? అధికసంఖ్యాబలం వున్నదని కాబట్టి ఎటువంటి శాసనాన్నైనా చేయవచ్చు. దీనివల్ల ప్రజలు ముఖ్యంగా రైతులు సుఖపడరు. ఈ విషయాలను ఈ బిల్లుకు ఆమోదముద్ర వేసేముందు గవర్నర్ శ్రద్ధగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.



విపణి దోరణి పట్ల భారత్ ఆందోళన

ఎగుమతులు పెరిగేఆస్కారం లేక అభివృద్ధి కృపి దెబ్బతింటుందని మొరార్జీ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 6

బ్రిటన్ ఐరోపా విపణిలో చేరాక, విపణిదేశాలలో సుంకం విధింపులేకుండా ప్రవేశించగల భారత ఎగుమతుల జాబితా మాడగా చాలా చిన్నదిగా వున్నదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి నేడు తమ ఆందోళన వెల్లడించారు.

ఇటీవలి తమ విదేశీ పర్యటనలో, విదేశీద్రవ్య పరిస్థితిపై జారీచేసిన ఒక ప్రకటన సందర్భంలో శ్రీ దేశాయి ఇంకా ఇలా పేర్కొన్నారు.

"బ్రిటన్ విపణిలో చేరిన తేదీనుంచే ఉమ్మడి విదేశీ టారిఫ్ భారతి ఎగుమతులకు కల్పించాలన్న ప్రస్తుత ప్రతిపాదన వల్ల మన ఎగుమతుల పరిధి అభివృద్ధి పథకాలు, చాలా తీవ్రంగా దెబ్బతినగలవు."

తమను తిరిగి వచ్చివస్తున్నంచి, బ్రిటన్-విపణికిముఖ్య జరిగే సంప్రదింపుల వార్తలు ప్రభుత్వానికి అందుతూనే వున్నాయి. మొదటి ప్రతిపాదనలలో కొంతి అభివృద్ధికరమయి మార్పు వచ్చినట్లు తెలిసింది. అయితే ఈ ఏర్పాట్లు తాలూకు మూలవ్యవస్థా త్రిమతి శుభ్యదృష్టిప్రభావాన్ని అర్థం చేసుకుని అనుసరణంగా వుండగలిగితే కష్టాలు కనుమరుగవడం లేదు."

"విదేశీ ద్రవ్యం నిల్వలపై పడ్డ ఎక్కువవుతున్నది. దిగుమతులను పరిమితంచేస్తూ అనవసర విదేశీ ప్రయాణాలు నిషేధిస్తూ, తీసుకున్న గట్టి చర్యల ఫలితాలు ఇంకా కొద్ది కాలానికగాని పూర్తిగా తెలియవు."

"ప్రభుత్వం అంతర్జాతీయ ద్రవ్య నిధినుంచి 2½ కోట్ల డాలర్లను తీసుకున్నది. ఈ అప్పునుంచి కొ యినంపాదుగాతీసి వడ్డీతో వడ్డీతో లని ప్రభుత్వ శయం దిగుమతి అవసరాలపై, తెలియకుండా గోరుంచి బయటికి పోయే మొత్తాలపై జాగ్రత్తగా ఒక కన్నుకనిపుంచవలసిన అవసరం ఎంతయినా వున్నది."

"విదేశీ ద్రవ్యం విషయంలో మన ఇబ్బందులు తీర్చేందుగాను ఎగుమతులు పెంచాలి."

"తృతీయ ప్రణాళిక మొదటి రెండేళ్ళకు విదేశాలకి చేసే మొత్తం ఎగుమతి రు 1126కోటు అనగా లక్ష్యం రు 1164 కోట్లకు ఇ కాగా 88 కోట్లు తక్కువ అమెరికా మినహా ఇతర దేశాలు ఇచ్చే ఋణాల సంగతి తెలియగానే ఈ లోటు తీర్చడానికి పైగా ఆ ఋణాలకు సమమైన మొత్తాన్ని అమెరికా కూడా ఇస్తుంది. ఈ రెండేళ్ళకాలపు ప్రణాళికాలంలోని మిగతా సంవత్సరాలకు కూడా అదేవిధంగా లభించగల అవకాశాలు అన్నాయి."

మాస్కో శాంతి మహాసభ

కమ్యూనిస్టు ప్రచారానికి విజయ దుందుభి

[మాస్కో శాంతిమహాసభ ముగిసీ ముగియకుండానే సోవియట్ యూనియన్ తిరిగి అణ్వస్త్ర పరీక్షలకు ఉపక్రమించటం ఆ మహాసభకే ఒక వింత స్వరూపాన్ని ఆపాదింపజేసింది. ఈ రెండేళ్ళకల సంబంధంతో పాటు, పాశ్చాత్య తటస్థ దేశాల ప్రతినిధులు, ఆ మహాసభలో ఏవిధంగా పాలుపంచుకున్నదీ శ్రీ రాబర్ట్ కాంట్వెస్ట్ యీ వ్యాసంలో వివరించారు. ఈ సభ్యసంఘం లండన్‌లో మహాత్మాగాంధీ హాలులో యిటీవల జరిపిన సమావేశం తాలూకు ప్రత్యేకనివేదికనుగూడా యిక్కడ పొందుపరుస్తున్నాము. మాస్కో శాంతి మహాసభలో తాము ఎలాంటి పాత్ర నిర్వహించిందీ, రెడీ స్క్వేర్‌లో తమ ప్రదర్శనలు ఏ తీరుగా నడిచిందీ యీ సంఘం ప్రతినిధులు యీ సమావేశంలో అభివర్ణించారు.]

అణ్వస్త్ర పరీక్షలను పునః ప్రారంభించాలనే సోవియట్ నిర్ణయం యిటీవల మాస్కోలో జరిగిన శాంతి మహాసభ మీద భయంకరమైన విషాదచ్ఛాయను ఆపాదింపజేసింది. అందులోను ముఖ్యంగా ఈ మహాసభ సమావేశం ప్రారంభం కావటానికి ముందే యీ నిర్ణయం జరిగి ఉండాలి కాబట్టి సభ వాతావరణం మరీ చేలగమై పోయింది. ఈ మహాసభ రాజకీయోపన్యాసమే మిటో స్పష్టమైనందువల్ల యిప్పుడది మహావిపరీతంగా కనిపిస్తుంది. సోవియట్ పంథాను ప్రశ్నను విశ్వాసపాత్రులైన వారు మహానిశ్చయం మరి తద్దృష్టిలోగానూ పోయిన పాశ్చాత్య ప్రతినిధులు యిక కోరేది ను వారి పని విధానమని బోర్డులో చేలుపెట్టినట్లయింది. "శాంతి పైపులకు సోవియట్ ప్రభుత్వ విధానాన్ని విడమరచి చెప్పవలసిన యస్ యస్ కృశ్చేవ్‌కు మేము ఎంతో కృతజ్ఞులమై ఉండాలి. ఇతర ప్రభుత్వాల అధిపతులకుగూడా అదే పని చేయవలసిన యీ మహాసభకు రావలసిందిగా మేము విజ్ఞాపనచేయటంకంటె చేయగలిగింది మేమా లేదు" అని జీన్ పాల్ సార్త్ర్ "ప్రావదా" కి లేఖరిలో అన్నారు. "పాల్గొనిన మైనదాలేదా" అని వామపక్ష లేబర్ పార్టీ మెంటు సభ్యులు సిడ్నీ సిల్వర్‌మన్ అనుమానంతో ప్రసంగిస్తూ ప్రశ్నించారు.

"అవునని చెయ్యిపారు ఘంటాపథంగా చెబుతున్నాను. సోవియట్ యూనియన్‌లో, మాస్కోలో, పాశ్చాత్య దేశాలలో అన్నిరకాల భావాలు, సిద్ధాంతాలకు చెందిన స్త్రీ పురుషులు కలుసుకొని స్వేచ్ఛగా సంభాషణగంగాను కలసికట్టుగా చర్చించుకొని అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాలకు రాగలిగారు. కమ్యూనిస్టు ప్రచారానికి అదొక విజయమైతే వారందుకు అర్హులు. ఏకపక్షనిరాయుధీకరణ జరగాలని కోరుతున్న శ్రీ సిల్వర్‌మన్ ప్రశ్నకు పాపలిస్టులకూ ఏకీభవించాలా అయితే ధాలను విపర్యాసంచటం ఎన్నడూ జరగని పని" అన్న శ్రీ కృశ్చేవ్ ప్రసంగంలోనే సమాధానం యిమిడి ఉంది.

లోగడ జరిగిన శాంతి మహాసభలకు దీనికి వ్యత్యాసం ఉందన్న కొందరు పాశ్చాత్య తటస్థదేశాల ప్రతినిధులు వాదం ఎరీకుకు నిలబడు పోలిస్ హయాములో కమ్యూనిస్టులచే పాలింపబడిన ప్రపంచశాంతినుండలి అధ్యక్షులు ఆ మహాసభల

మంచినీటిసప్లైపథకాలఅమలు ప్రైవేటు సంస్థలకు అప్పగింత

ప్రభుత్వాలోచనలో ఉన్నట్లు మంత్రివెల్లడి

రాజమండ్రికి ఈ ప్రణాళికలో డ్రైనేజి రాదు

(స్వకీయ విలేఖరి) రాజమండ్రి ఆగస్టు 5:

మంచినీటి సరఫరా శీఘ్రంగాను, సమృద్ధిగాను జరిగేందుకు వీలుగా పథకాల అమలు, నిర్వహణ బాధ్యతలను అమెరికాలో వలె ప్రైవేటు సంస్థలకు అప్పగించే ఆలోచన కలదని మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఈ ఉదయం రామకృష్ణ సేవాసమితి ఆవరణలో జరిగిన పౌరసన్మానానికి సమాధానమిస్తూ వెల్లడించారు

ఇంకా ఇలా అన్నారు

"ఊరుప్రక్కగా గోదావరి ప్రవహిస్తున్నా ఇక్కడ ఉళ్లోనూ త్రాగిన నీరు పల్లయికాదు జబాబా పెరుగుదల అవసరమున్న దానికంటె ఎక్కువగా జరగడంవల్ల సరఫరాకు ప్రభుత్వం ఆలస్యం చేసింది కాని ఇప్పుడు శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వం మంచినీటి సరఫరకు అధిక ప్రాధాన్యం ఇవ్వదలచింది

ఆపురపాలకులు రు 7 లక్షల ఖర్చుతో 3 లక్షల గ్యాలన్ల కెపాసిటి రిజర్వాయరు నిర్మించేబగులు ఇంకొక ఖర్చుచేసి 4 లక్షల గ్యాలన్ల కెపాసిటి నిర్మించాలని వారు సలహా ఇచ్చారు దీనికి మోదం ఇవ్వడంలో ప్రభుత్వం ఆలస్యం చేయదని హామీనిస్తున్నాను ఎన్నికయిన అవధికాలు, అధికారులు, రేట్ పేయర్ ఎట్లా తమ బాధ్యతలు గుర్తించాలని హెచ్చరిస్తున్నను ఏమాత్రం నిర్లక్ష్యం కనబరిచినా ప్రజలు సహించరు మీరు కోరిన పౌకర్యాలను మంత్రిమండలి పరిశీలన కు చేపడతాను రాజమండ్రి మురుగు పారుదల పథకం ఈ ప్రణాళికలో చేర్చవీలులేదు."

మున్సిపల్ వాటర్ సప్లయి హెడ్ వర్క్సు విస్తరణకు మంత్రి కంటు స్థాపన చేశారు సమ్మేళన ప్రశస్తిని పురపాలక అధ్యక్షులు శ్రీ నిడమర్తి వెంకటనరసింహం చదివి సమర్పించారు శ్రీ బాలాజీదాసు వందనమర్పించారు యువజన కాంగ్రెసు మ్యూనిసిపల్ కౌన్సిలర్ నివాసల, ఉపాధ్యాయసంఘ విజ్ఞప్తిపత్రాలను స్వీకరించారు.

రెండు దినపత్రికల మూసివేత

కార్మికమంత్రి శ్రీ గురుమూర్తి శాసనసభలో వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 4 రాజధానినుంచి వెలువడుతున్న 'ఆంధ్రపత్రిక', 'ప్రజాప్రభ' అనే రెండు దినపత్రికలు జూలై రెండవవారం లో మూసివేయబడినాయని నేడు శాసనసభలో శ్రీ వి. వి. కృష్ణస్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి వెల్లడించారు

పత్రికారచయితల చట్టంప్రకారం ముందుగా నోటీసు అందజేయకుండా ఈ రెండు దినపత్రికలను హఠాత్తుగా మూసివేసి పనివారివందర్నీ తొలగించి వేశారని మంత్రి తెలియజేశారు

పత్రికా రచయితలతో బాటు పనివారికందరికీ అరికి ఇబ్బందులకల్గ వేతనాలను చెల్లించవలసి ఉన్నదని తెలిపారు

శ్రీ విశ్వనాథం గారి అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వవలసిన డబ్బు ఇచ్చి తీరాలనిమాత్రం చెప్పారు

చైనాతో వివాదం

రష్యా ఉపప్రధానికి తెలిపామని నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 6

భారత చైనా సరిహద్దు వివాదానికి సంబంధించిన అతిసున్నితమైన పరిస్థితి గురించి రష్యా ఉపప్రధాని మికోయానకు ఎరుకపరచామని ప్రధాన మంత్రి వెల్లడించారు

నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుతూ, భారతి దేశంగుండా వెడుతున్న రష్యన్ జాయకునిలో చైనా భారతి సరిహద్దు వివాదాన్ని గురించి ప్రత్యేకం చర్చించలేదు పరిస్థితి చాలా సున్నితంగా ఉందని మాత్రం సేన చెప్పాను అంతేగాని చర్చ చలేదు అని శ్రీ నెహ్రూ అన్నారు

ఉద్రిక్త తరిగ్గి సరిహద్దు వరుస్థపై అనుకూలమైన వాతావరణం ఏర్పడేదుకు వీలుగా ఉభయసేనలు ఉపసంహరించుకోవాలన్న భారతి ప్రతిపాదనను చైనా ప్రభుత్వం ఒప్పుకోలేదని విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేశ్ సింగ్ తెలియజేశారు

ఆంధ్రప్రదేశ్ సమస్యల పరిశీలన

ఆరు ఉపసంఘాల నియామకం

హైదరాబాద్ ఆగస్టు 4: రాష్ట్రానికి సంబంధించిన వివిధసమస్యలతో వ్యవహరించటానికి గాను రెండురోజుల పాటు జరిగిన ఆంధ్రప్రదేశ్ పార్లమెంటుసభ్యుల సమావేశం ఆరు ఉపసంఘాలను నియమించింది

నీటిపారుదల విద్యుచ్ఛక్తి సంఘానికి డా॥ కె. ఎల్. రావు పరిశ్రమల సంఘానికి శ్రీ కె. మోక్షేశ్వరరావు, విద్య ఆరోగ్య సంఘానికి శ్రీ అక్బర్ అలీ ఖాన్, కరువు నివారణ సంఘానికి శ్రీ ఈశ్వరరెడ్డి రవాణా మార్గాల సంఘానికి శ్రీమతి అమ్మన్న రాజా ఆరిక సంఘానికి శ్రీ హెచ్. వి. హెడాలు కన్వీనర్లుగా నియుక్తులైనారు

పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి జాగార్తున పాగర్ ప్రాజెక్టులు, విద్యుత్ శక్తి పార్లమెంటు సభ్యుల అధిక ప్రాధాన్యతయిన విషయాలని అన్నారు వరద నివారణ పథకాలను ప్రణాళికలనుండి వేరుచేయాలని ఆయన సూచించారు

నగరపాలక స్థాయి సంఘం

అధ్యక్షులుగా శ్రీ ఓనార్సి లాల్‌గుప్తా ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 4:-

హైదరాబాదు నగరపాలక సంఘానికి కొత్తగా ఏర్పాటయిన స్థాయీ సంఘం నూతన అధ్యక్షులుగా శ్రీ బజార్సిలాల్ గుప్తా నిన్న ఎన్నికయ్యారు పూర్వపు అధ్యక్షులు శ్రీ వి. జె. వీరేశం ఎన్నిక సమావేశానికి అధ్యక్షత వహించారు

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైలుమార్గాలు

తృతీయ ప్రణాళికలో చేర్పించటానికి రాష్ట్ర ప్రభుత్వపు కృషి మంత్రి వివరణ

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి) హైదరాబాదు ఆగస్టు 4:

తృతీయప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని నూతన రైలుమార్గాలను చేర్చవలసిందని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించిందనీ కేంద్రాన్ని ఒప్పించటానికి తీవ్రకృషి చేస్తున్నదనీ రాష్ట్రరవాణా వార్తా ప్రసారాల శాఖమంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ శ్రీ ధర్మ విజయ్ తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు

రాష్ట్రప్రభుత్వం ఈ క్రింది కొత్త రైలుమార్గాలను కోరిందని మంత్రి వివరించారు.

1 జాగార్తున పాగర్ మీదుగా ఒంగోలు హైదరాబాద్ మార్గం ఈ బ్రాడ్ గేజ్ మార్గాన్ని తిరువాతికాలంలో అదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ కాగజ్ నగర్ వరకూ పొడిగించాలి

(2) శ్రీశైలమునగరి నల్లగొండ ఖమ్మం, (మా చెర్లకు బ్రాంచిలైనతో సహా)ల గుండా రాయమాదు కొత్త గూడెం మీదుగా గేజ్‌లైను

(3) భద్రాచలం మీదుగా కొత్తగూడెం విశాఖపట్నం బ్రాడ్ గేజ్‌లైను (భద్రాచలానికి బస్ జిల్లాలోని బలియా జిల్లాకి మధ్య లైను కూడ)

(4) రామగుండం నిజామాబాదు బ్రాడ్ గేజ్‌మార్గం

(5) సెల్లూరు మైదుకూరు బ్రాడ్ గేజ్‌మార్గం

(6) మైదుకూరు, కడప పీలేరు, పాకాల మీదుగా నంద్యాల కొట్టాడి బ్రాడ్ గేజ్‌మార్గం

(7) మద్రాసు - పాలారు లైనును కాకినాడ మీదుగా నుళ్ళించటం

ఈ కొత్త మార్గాలన్నీ తృతీయ ప్రణాళికలో చేర్చదగిన అన్ని అర్హతలూ కలిగి ఉన్నాయని మంత్రి అన్నారు

విజయవాడ - వాల్తేరు హైదరాబాద్ - బరంగల్లు హైదరాబాదు కర్నూలు రైలు మార్గాలపై విద్యుత్ రైళ్ల ప్రవేశపెట్టాలనికూడ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించిందని మంత్రి అన్నారు

శ్రీ బావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ తూర్పుగోదావరి జిల్లాలోని అలమూరు వద్ద గోదావరిపై నిర్మిస్తున్న వంతెనకు సంబంధించి పునాదులు క్రింది కట్టడ నిర్మాణం పనులు పూర్తి అయినాయనీ పై కట్టడపు ప్రధానమైన పనులుకూడ ప్రారంభమైనాయనీ పై కట్టడంలో ప్రధానమైన ప్రిస్ట్రెస్డ్ కాంక్రీటు కట్టడపు డిజైనులను కేంద్రానికి పంపించటం జరిగిందనీ కేంద్రం నుండి అనుమతి రాగానే పై కట్టడపు నిర్మాణం ప్రారంభించగలదని మంత్రి తెలియజేశారు

శ్రీ జి. సంజీవరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ కార్మిక మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి సిర్పూరు కాగితపుమిల్లుల యాజమాన్యం వారు 1959 60 లో కార్మికులకు బోనస్ యిచ్చారనీ 1960 61 లో బోనస్‌లో యివ్వలేదనీ 1959 60 60-61 సంవత్సరాలలో సిరిసిల్క్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు కార్మికులకు బోనస్ యివ్వలేదనీ చెల్లడించారు

సిర్పూర్ కాగితపుమిల్లు సిరిసిల్క్ ఫ్యాక్టరీ యాజమాన్యాలకూ కార్మికులకూ బోనస్ విషయంలో వచ్చిన వివాదాన్ని 1962 జూన్ 14 వ తేదీన జారీచేసిన నెం 1078 జి ఓ ద్వారా ఎన్‌క్వాయిరీకు పంపించటం జరిగిందని కూడా మంత్రి అన్నారు

1960-61 వ సంవత్సరానికి సిరిసిల్క్ ఫ్యాక్టరీ కార్మికులు బోనస్ కోరలేదని కూడ మంత్రి చెల్లడించారు

శాసన సభ్యునిపై నేరారోపణలు

ఉపసంహరించుకునే వీలు లేదని సెషన్ జడ్జి నిర్ణయం

హైదరాబాదు, ఆగస్టు 5 భారత రేడియో యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కాంగ్రెసు అభ్యర్థిగా రాష్ట్ర శాసన సభకు ఎన్నికయిన శ్రీ జి. సంజీవరెడ్డి తిరిగి సైకిల్ పోటీ మ్యూనిసిపాలిటీ ఈ ఉపసంహరించుకోడానికి రాష్ట్రప్రభుత్వ దేశంతో ఎలక్షన్ ట్రిబ్యూనల్ కేసును ఉపసంహరించుకోడానికి రాష్ట్రప్రభుత్వ దేశంతో ఎలక్షన్ ట్రిబ్యూనల్ దాఖలుచేసిన పిటిషన్లను అదిలాబాదు సెషన్సుజడ్జి ఆగస్టు 3 వ తేదీన త్రోసిపుచ్చారు

భారతి శిక్షాస్మృతి 353 సెక్షన్ క్రింద శ్రీ సంజీవరెడ్డి ప్రభృతులపై కేసులు నమోదుచేయ బడినవి

ట్రిబ్యూనల్ వారి కేసు ప్రకారం శ్రీ సంజీవరెడ్డి సిర్పూర్ కాగజ్ నగర్ కు చెందిన మరి 29 మంది వ్యక్తులు కలసి 1959 డిశంబరు 27 వ తేదీన సిర్పూర్ కాగితపుమిల్లు సిరిసిల్క్ ఫ్యాక్టరీ ప్రధాన కార్యదర్శి నివాస గృహంపై దాడిజరిపారని తెలుస్తోంది ఆ ఫ్యాక్టరీలకు చెందిన వివిధ అధికారుల ఇళ్లను తుట్టతుత్తూరట హత్య ప్రయత్నం అస్తులబూడి మారణాయుధాలతో దాడిమొదలయిన నేరాలక్రింద వారినందరినీ 1961 ఫిబ్రవరిలో సిర్పూర్ మున్సిఫ్ మేజస్ట్రేటు సెషన్సుకోర్టుకు పంపారు సెషన్స్ కోర్టులో విచారణ జరుగుతోంది

పబ్లిక్ ప్రాసిక్యూటర్ పిటిషను త్రోసిపుచ్చుతూ దేశంలో హింసాత్మక చర్యలను చిటపటిద్దు ప్రవర్తనలను అనుమతించడానికి వీలులేదని సెషన్సు న్యాయమూర్తి తెలియజేశారు

సెంట్రల్ ఎక్సైజు తరుపున శ్రీ పి. శ్రీవాస్తవ ప్రభుత్వం తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ దేవేంద్ర వాదించారు

సిర్పూర్ కాగజ్‌నగర్ మునిసిపాలిటీగా మార్పు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 3 ఆదిలాబాదు జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణ పురపాలక సంఘంగా రూపొందించాలని ప్రభుత్వం ఆదేశించింది

స్వయంసమృద్ధిగాదు ఎగుమతి శక్తిసాధించాలనికూడా లక్ష్యం

ప్రణాళిక ఉద్దేశ్యాలపై మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 5: తృతీయ ప్రణాళిక లక్ష్యం దేశం వ్యావసాయక పారిశ్రామిక సరుకులలో స్వయం పోషకం కావడమేకాదని ఎగుమతులుచేసే శక్తికూడా కలిగి వుండేట్లు చూడటమే నని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యకర్తల సమావేశంలో చెప్పారు

ఇంకా ఇలా అన్నారు

"వచ్చే పథకాలలో దేశం ఉక్కు అల్యూమినియం, భారీ యంత్రాల విషయంలో స్వయంసమృద్ధి పొందిస్తుంది ప్రతి, చౌరకువంటి ముడి పదార్థాలు ఎంత ఎక్కువగా వుత్పత్తి చేస్తే దేశం అంత ఎక్కువగా విదేశీద్రవ్యాన్ని సంపాదిస్తుంది అదిధంగా ఆర్థిక పునాది బలంగా వేయడం జరుగుతుంది"

"విదేశాలు ఆశించిన మనకు సహాయపడుతున్నాయి దీనివల్ల లోటు 800 లక్షల డాలర్లకు తగ్గి ది ఈ లోటు కూడా పూడగలదని ఆశిస్తాను పూడకపోయినా దేశంలో నే తగు మార్గాలు చెలికి డబ్బు సంపాదించాలి ఎంగుకంటే తృతీయ ప్రణాళిక విజయవంతంగా అమలుజరగాలని దీక్ష వహించివున్నాం"

"ఈ ఎగుమతిలో కాంగ్రెసు బాధ్యత ఎక్కువ పునర్నిర్మాణ కృషిలో కాంగ్రెసు పాత్ర ఎంతయినా వున్నది ప్రతి కాంగ్రెసువాది క్రమశిక్షణగల గట్టిగా పాటిస్తే ఇది సాధ్యం ఎవరికయినా ఇది వచ్చకపోతే, వారు ఎన్నుకు పదవులకు రాజీనామా లు కాంగ్రెసు వాగ్దానాలు తమ విభేదాలను లోలోపలే దర్బించుకోవాలి బయట తగవులు పనికిరావు ప్రజలఎదుట వారు తమ ఐక్యతను చాటాలి తప్పులను అంగీకరించి భవిష్యత్తుకోసం పాఠం నేర్చుకోవాలి

"కాంగ్రెసులో లోపాలు న్నాయి దాని కొక విశిష్ట స్థానం వున్నది గమనారాధ్యం విగతీవిధానం ప్రజలకు వచ్చవని ప్రతి పక్షాలు అనవచ్చు కాని ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు దీనిని అమోదిస్తున్నారు

"ప్రస్తుత ప్రభుత్వాలు కేవలం పనివ్యయప్రణాళికా లుండాలి ఇది లేక పోతే సంస్థ బలహీనపడుతుంది నేతానికి కూడా ముప్పు ఈ రెండూ ఒకదానిపై నొకటి ఆధారపడినవి"

"పట్టుదల కలిగిన క్రమ ప్రజాతంత్ర జాతీయ సైక్యతి పోషిస్తుంటే జనస్థాపన జరుగుతాయి కాంగ్రెసు వాదులు ఇందుకు కృషి చేయాలి"

శాంతివాదుల సభలో అశాంతి, అల్లరి, ముష్టి ఝుళిపిస్తూ తీవ్రవాగ్యుద్ధం

బ్రస్సెల్స్ ఆగస్టు 5 ఇరువర్గాల శాంతి ఉద్యమవాదులు నేడిక్కడ వాగ్వివాదానికి దిగగా అది ఇంతకు అంతంతై గంటన్నర పిడి చలవ వాగ్యుద్ధంగా పరిణమిల్లింది అశాంతి కారకులైన శాంతి వాదులను శాంతి పరచడానికి దండధారులైన పోలీస్ దళం వారాయాత్రచేయ వలసివచ్చింది

ఇప్పటి హైడల్ పార్కు కార్నర్ బస్టాండ్ వద్ద సెంటినరీ పేస్ వద్ద క్వీన్స్‌లాండ్ కార్మికసమాఖ్య జన సంఘమూ క్వీన్స్‌లాండ్ శాంతి సమితి హిరోషిమాపై అణ్వస్త్రప్రయోగం 17 వ వార్షిక నిరసన ప్రదర్శనలు జరిపాగా యాభై జన సంఘం వక్త ఒకరు శాంతి సమితిని కమ్యూనిస్టు ఫ్రంట్ సంస్థగా వర్ణించేసరికి సమితి అనుయాయులు విజృంభించి, కేబర్ పార్టీ వారి పతాకాలను పరపరా చించివేయ నారంభించారు అంతటితో ఘర్షణ ప్రారంభమై ముష్టి పోటు చెవులు చిల్లులు ఎడేటంత్రి బిగ్గరగా ఒకరినొకరు నిందించుకొన్నారు

కాశ్మీర్ సమస్య

ఇతర్ల తోక్యింతో తేలదని చాగ్లా హెచ్చరిక

డిల్లీ ఆగస్టు 4 బయటి వారి తోక్యింతో కాశ్మీరు సమస్య పరిష్కారంకాబోదని విర్లండ్‌లో భారత రాయబారి శ్రీ యం. సి. చాగ్లా నేడు ఇక్కడ ఒక సభలో చెల్లడించారు పరిష్కారాన్ని కిచ్చిన ఈ సభలో శ్రీ చాగ్లా వ్యాయరిత్యాను, రాజ్యాంగరీత్యాను కాశ్మీరు భారతి అంతర్భాగమని పేర్కొన్నారు కాశ్మీరులో పరిపాలనా పరమైన విర్వహించాలని భారతను భద్రతా మండలి కోరలేదని పాకిస్తాన్ కొన్నిసార్లు వ్యాఖ్యలు చెరపరిస్తే పెట్టిపెట్టి జరగాలని తీర్మానించడం జరిగిందని, అయితే పాకిస్తాన్ ఈ వాటికి అవి ధులను నిర్వర్తించనేదని చెప్పారు కాశ్మీరుప్రజలు తమ అభివృద్ధిని తమ్మరు చాటారని వివరించారు కాశ్మీరు ప్రజల స్థితిగతుల అభివృద్ధికి ఈ 14 ఏండ్లలోను భారత లోకేడు నిధులను ఖర్చుచేసిందని తెలిపారు శాంతిభద్రతలను భగ్నం చేసి పెట్టిపెట్టి పేళ్లతో పతోద్రకాలను రెచ్చగొట్టడం భావ్యమా? అని ప్రశ్నించారు భారత్ లోగల రాష్ట్రాలకు ముస్లిం ప్రజలు తోటివారితో సమానస్వేచ్ఛను హక్కులను అనుభవిస్తున్నారని స్పష్టం చేశారు నిర్యుద్ధ ప్రకటనకు భారత్ సర్వదా సంసిద్ధమని ఎన్నో సార్లు శ్రీ అయూబ్‌ను శ్రీ నెహ్రూ ఆహ్వానించారని తెలియజేశారు

భారత్ త్వరలో సే స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను రూపొందించుకోగలదని ఒక ప్రశ్నకు బదులు చెప్పారు

భారత్ ఎయోజనాలను కొనుగోలు పథకంలో బ్రిటన్ విముఖతతో వుండటంవల్ల మేలు జరగవచ్చునని సూచించారు

వికలాంగులకు ఉద్యోగ సాధక కేంద్రము

న్యూఢిల్లీ, ఆగస్టు 4 వికలాంగుల నిమిత్తము హైదరాబాద్ లో ఒక ప్రత్యేక ఉద్యోగ సాధకకేంద్రమును భారత ప్రభుత్వము వారు మంజూరు చేశారు ఇదిగాక మరో మూడు కేంద్రాలు బొంబాయి, ఢిల్లీ హైదరాబాద్‌లో పని చేస్తున్నాయి ఈ సంవత్సరంలో దరిమిలా కలకత్తా చెంగల్పట్టులలోకూడా ఇంకో రెండు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేస్తారు క్రిడి కంటి లాంటి అంగవైకల్యాలలో పని తెలిసినవారికి పని కల్పించడము ఈ కేంద్రాల లక్ష్యము

సిమెంటు కంపెనీలో ఇద్దరి దుర్మరణం

శాసనసభలో వివరణ

హైదరాబాదు ఆగస్టు 5 విజయవాడవద్ద ఆంధ్రసిమెంటు కంపెనీలో జూన్ 29 న జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు 8 మంది గాయపడడం ఉదంతాన్ని విన్న శాసనసభలో మంత్రి వివరించారు

ఈ ప్రమాదాన్ని గురించి కార్మిక మంత్రి ఒక ప్రకటనచేస్తూ కొలిమి చుట్టూవుండే వత్రాన్ని చల్లబరచడానికి నీళ్ళు పోస్తూండగా ఇద్దరు వ్యక్తులు కాలిపోయి చనిపోయారని, 8 మందికి గాయాలు తగిలాయని వివరించారు

అణ్వస్త్ర పరీక్షా నిషేధం

అమెరికా కొత్త ప్రతిపాదనలు

జెనీవా ఆగస్టు 4: వాషింగ్టన్‌లో, సంప్రతింపులు జరిపి వెడిక్కడకు తిరిగి వచ్చిన అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ డీన్ విలేఖరులతో ముచ్చటిస్తూ అణ్వస్త్ర పాటన పరీక్షానిషేధ సమస్యా పరిష్కారానికి తాను తిరిగి కృషి చెయ్యబోతున్నానని అమెరికా కొత్త ప్రతిపాదనలకి జనాంతిలో సోవియెట్ ప్రతినిధి శ్రీ వాలెరియన్ జోరిన్‌తో చర్చించదలచానని చెల్లడించారు

జపాన్‌లోని హిరోషిమా లో అమెరికనులు ప్రయోగించిన మొట్టమొదటి అణ్వస్త్రంకంటె ఇది 2000 రెట్లు శక్తి మంతమైనది కాగా ఆ ప్రయోగం జరిగి నేటికి సరిగా 17 సంవత్సరాలయింది

ఈ 40 మెగాటన్నుల అస్త్ర ప్రయోగం గురించి మాస్కోనుంచి అధికార ప్రకటన యింకా వెలువడలేదు అయితే శీఘ్రమైనదులోను అమెరికాలోని అణుశక్తి పరిశోధన సంస్థవారు ఈ ప్రేలుడు జరిగినట్లు కనుగొన్నారు

ఉత్తర పసిఫిక్‌లోని విశ్వాస్యమైన నొవాయ జెమ్లూయాలో (నొవాయ జెమ్లూయా అనగా నవసీమ) "రాక్షసి బాంబు" ప్రయోగం జరిగింది క్రిందటి ఆదివారాలు కొలంలో అణ్వస్త్ర పాటన పరీక్షలు జరిపే వున్నది

పసిఫిక్‌లో అమెరికా అణ్వస్త్ర పాటన పరీక్షలు జరిపినందుకు తాము కూడా పరంపరగా పరీక్షలు ఆరంభిస్తామన్నట్లు రష్యా తీవ్రమైన ప్రకటించింది. అందులో యిది మొదటిది

గత జూలై నెల తొమ్మిదవ తేదీన పసిఫిక్‌లోని జాన్‌స్టన్ దీవిలో అంతరిక్షంలో అమెరికా 10 మెగాటన్నుల మహాస్త్రాన్ని ప్రయోగించిన విషయం పాఠకులకు విదితమే అమెరికా పరీక్షలకు జవాబుగా తాము అత్యాధునిక అణ్వస్త్రాలను పరీక్షించ నున్నట్లు రష్యా విదితం చేసి 40 మెగాటన్నుల బాంబుతో బోటిచేశారు

క్రిందటి మహాసంధిలో మాస్కోలో ప్రపంచ విరాయుధీకరణ, శాంతి పాలనమహాసభలో ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ప్రసంగిస్తూ సోవియెట్ రష్యాభద్రతకు, సామ్యవాద రాజ్యాల క్షేమానికి తగు చర్యలు తీసుకోవలసి తప్పని పరిస్థితులు ఏర్పడినవన్నారు

మరింత శక్తి వంతమైన ఆయుధాలను తయారుచెయ్యడం సామ్యవాద రాజ్యాలకు తప్పనిసరి అయినదని ఆయన పేర్కొన్నారు కూడా

పంజాబ్ గవర్నర్‌గా శ్రీ కె. సి. రెడ్డి

ముఖ్యమంత్రి కైరాన్ వెల్లడి

న్యూఢిల్లీ ఆగస్టు 5: కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ కె. సి. రెడ్డి బహుశా పంజాబ్ గవర్నరుగా నియమింపబడవచ్చునని ఆరాష్ట్రపు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నేడిక్కడ అన్నారు

ప్రస్తుతం ఆరాష్ట్ర గవర్నరుగా వున్న శ్రీ ఎస్. వి. కాజ్లీ అపదవికి రాజీనామాఇచ్చి తమను త్వరలో తప్పుతో నివ్వకలసిందిగా కోరుతూ వున్న శ్రీ కైరాన్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కొత్త గవర్నర్ నియామకం గురించి తమకు లాంఛన పూర్వకంగా ఎవరూ ఏమీ తెలపలేదనికూడా అన్నారు.

భారత్‌లో కొత్త నాయకత్వం కోసమై పాకిస్తాన్ నిరీక్షణ

నెహ్రూ హయాంలో కాశ్మీర్‌ను కాజేయడం సాధ్యంగాదని అయూబ్ ఖాన్ నిరాశ

తమ మైత్రిపైనే భారత్ భద్రత ఆధారపడి ఉందట

కరాచీ ఆగస్టు 5:

భారతదేశం భద్రత పాకిస్తాన్‌తో మైత్రిపైనే ఆధారపడి వున్నదని అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేడిక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు

భారత్ అదేపనిగా పాకిస్తాన్ ప్రతికూల వైఖరిని అనుసరిస్తున్నదని ఆయన ఆరోపించారు కూడా

భారత ప్రభుత్వపు విదేశ నీతి మూలం పాకిస్తాన్‌ఎట్ల శిత్రుత్వమేనని పాకిస్తానును విస్మరించి, విశ్వాసం చెయ్యడమే భారత్ ఏకైక లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు

దేశంలో సైనికశాసనం ఎత్తివేసిన మీదట అయూబ్ ఖాన్ బహిరంగ సభలో ప్రసంగించడం ఇదే మొదటి సారి

శ్రీ అయూబ్ ఖాన్ ఇంకా యిలా ప్రసంగించారు

"పాకిస్తాన్ విధ్వంసం కాకుండా కాపాడగలం పాకిస్తాన్‌లోని చివరి వ్యక్తి చివరి రక్తబిందువు నే కొరకే వరకు మాతృ దేశాన్ని రక్షించుకోడం జరుగుతుంది

"పొరుగు దేశమైన భారత్‌తో మైత్రిపూర్వకంగా మెలగాలనే పాకిస్తాన్ వాంఛిస్తున్నది అయితే ఈ విషయాన్ని భారతి ప్రస్తుతి పాయకులు గ్రహించలేదు

కాశ్మీరు తేలితే కథ్యమే వుండదు

"కాశ్మీర్ సమస్యను సుహృద్భావపూర్వకంగా పరిష్కరించు కొన్నట్లయితే భారత్ పాకిస్తాన్‌ల మధ్య ఇక కయ్యమే వుండదు

భారతి ప్రధాని శ్రీ నెహ్రూ కాశ్మీర్‌లో ప్లెబిసైట్ విషయంలో మాట తప్పారు అయినా జాలాని స్పృహ కలుగలేదు భారతిభద్రతకు పాకిస్తాన్‌తో మైత్రి పైనే ఆధారపడి వున్నదని గ్రహించదగిన పాయకులు ప్రభుత్వ పాలకత్వం వహించే తరుణంకోసం ఎదురు చూస్తున్నాము

"ఇక పాకిస్తాన్ అంతరంగిక విషయాలగురించి ఒక్కమాట:

"పాకిస్తాన్ పద రాజ్యాంగంలో ప్రధానమైన మార్పులు చెయ్యాలని పూర్వపు రాజకీయ పక్షాలు కోరుతున్నారు ఇది ఎన్నటికి సంభవం కాదు పార్లమెంటు స్వల్పమైన మార్పులుచేసే శాసనాధ్యక్షులేదు"

సరిహద్దు చర్యలపై అనధికార తీర్మానం

వ. బెంగాల్ శాసనసభ ఏకగ్రీవామోదం

కలకత్తా, ఆగస్టు 4 న్యాయ విరుద్ధంగా తరుచు పాకిస్థానీయులు ప్రవేశిస్తూ వుండటం సరిహద్దుప్రాంతాలలో పాకిస్థాన్ సేనలు దాడులు జరుపుతూవుండటం దృష్ట్యాసరిహద్దులో కార్యలను పటిష్టం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్న ఒక అనధికార తీర్మానాన్ని నేటి వుదయం వ. బెంగాల్ శాసనసభ కి గంటల చర్చ తదనంతరం ఏకగ్రీవంగా ఆమోదించింది.

సిరియా సరిహద్దులో ఇరాకీ సైన్యాలు

ఆదేశంపై దురాక్రమణ ఏదీ జరక్కుండా నిరోధించడానికిట

డమాస్కస్ ఆగస్టు 6:

సిరియాపై ఎట్టి దురాక్రమణ అయినా జరిగితే దానిని అంతమొందించడంలో సహాయపడేనిమిత్తం ఇరాకీ సైన్యాలు సిరియా సరిహద్దులో కేంద్రీకరించబడుతున్నమాట నిజమేనని తమకు వార్త అందినట్లు సిరియా ప్రధాని డాక్టర్ బషీర్ ఎల్ అజ్మా చెల్లడించినట్లు డమాస్కస్‌నుంచి వెలువడే "అల్సాడా అలామ్" వార్తాపత్రిక ప్రకటించింది

సిరియా శాంతి భద్రతల రక్షణలో తోడ్పడవలసిందని ఇరాక్‌నుకాని మరే అరబ్ రాజ్యాన్ని కాని తాము అర్థించ పడలేదని డాక్టర్ అజ్మా నొక్కి వక్కాణించారు దేశ రక్షణకు సిరియా ప్రజలు, సైన్యాలు సమర్థులని కూడా "అల్సాడా అలామ్" వ్యాఖ్యానించింది.

"బాజర్ తిక్వ వ్యాప్తి విరోధకార్యక్రమంలో ఇరాక్ సైనిక చలనం ఒక ముఖ్యగార్య శాబరిజం సమస్త అరబ్ రాజ్యాలకు ప్రమాదకరంగా పరిణమించింది" అని కూడా "అల్సాడా అలామ్" వ్యాఖ్యానించింది.

అఖిలభారత మానేజ్‌మెంటు సంఘంవారి ఆధ్వర్యాన మద్రాసులో రెండు రోజులపాటు మానేజ్‌మెంటు సమస్యలపై జరుగనున్న సదస్సులో పాల్గొనే నిమిత్తం వచ్చిన అమెరికన్ మానేజ్‌మెంటు నిపుణులు చిత్రంలో (ఎడమనుంచి రెండు) జాన్ ఎమ్ పేన్ జట్టు నాయకుడు డిన్ జాన్ ఈ బర్చర్క్ (కుడినుంచి మూడు) ప్రొఫెసర్ కార్రోల్ ఎల్ విల్సన్ (కుడివేపు చివర)లను చూడవచ్చును (ఎడమప్రక్క మధ్య) శ్రీ కె పి రామస్వామి (అధ్యక్షులు) ఎడమచివర ఉప కార్యదర్శి శ్రీ ప్రతాపచంద్రన్ కుడినుంచి రెండు శ్రీ మహేశ్‌చంద్ర (డైరెక్టర్ అలిండియా మానేజ్‌మెంట్ సంఘం) గలరు

శబరిప్రాజెక్టుకు అడ్డువస్తుంటే రామపాదసాగర్‌కు స్వస్తి

శాసనసభలో మంత్రి ఎ సి వివరణ

పోలవరంవద్ద డాం నిర్మిస్తామని హామీ

హైదరాబాదు, ఆగస్టు 6: "రామపాద సాగర్‌కు స్వస్తి చెప్పబడింది అని నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి నిన్న శ్రీ పెట్లోట వెంకటరమణకు సమాధానమిస్తూ శాసనసభలో చెప్పారు

[ఈ ఉదంతం విన్న కొంత సంగతి కలిగా వేళాగ — ం]

మంత్రి యిట్లా చెప్పారు మద్రాసు రాష్ట్రములో అన్ని ప్రాంతములనీ వుండగా రామపాదసాగర్ ప్రాజెక్టుకు ఎరిలో ఏ జరుపుతుంది దానికి నూట యిరవై తొమ్మిదికోట్ల రూపాయిలు ఖర్చు అవుతుందని అందువల్ల దీనిని అమలు జరిపితే పన్నెండు లక్షల ఎకరాలకు మొదటివంట అదనముగా నీరు దక్కుతుంది అందువల్ల దీనిని అయిదు లక్షల ఎకరాల రెండో పంటకుకూడా నీరు అందుతుందని అందువల్ల శబరి ప్రాజెక్టు అదనముగా గోదావరి తొమ్మిది లక్షల తొంభై వేల ఎకరాల్లో నష్టం దక్కకున్నారు కృష్ణా గోదావరి డెల్టాలలో కలిసి ఈ ప్రాజెక్టు యిప్పుడు పూర్తిగా స్వస్తి చెప్పబడిందన్న మాట నిజమే దీనికి కారణము శబరి ప్రాజెక్టు ఆయకట్టు ప్రధానపాత్ర మునిగిపోతుందన్నదే దీనికి ప్రత్యామ్నాయముగా ఇప్పుడు పద్దడామ్ కేట్టసంగతి ప్రభుత్వ పరిశీలనలో వున్నది

ఎం పిల్లయ్య రామపాదసాగర్ వస్తుందని అప్పుడు లాభిస్తుందని తిండవ మున్నారు ప్రాజెక్టులు ఆలస్యచేశారా? మరి యిదివరకే వాటిని పూర్తి పరిశీలన చేయిస్తారా?

మంత్రి దాన్నిగురించిన సూచారం తెలియదు

శ్రీ కొడుకటి గోవిందరావు రామపాద సాగర్ ప్రాజెక్టు నిర్మాణం పరిశీలనలో వున్నదని పరిశీలన చేసి దర్యాప్తు తీసుకుంటామనిమాటిచ్చి డిప్యూటీ మంత్రి చెప్పారు

మంత్రి మాజీ మంత్రి ఏమి చెప్పారో తెలియదు రామపాదసాగర్ వచ్చేటట్లు లేదు

శ్రీ కే రామలింగారెడ్డి: నిజాం ప్రభుత్వం వుండగా యిది చేయాలని అన్నారు ఎనభై కోట్ల రూపాయిలు వెచ్చించాలని ప్రాంతీయ సంఘము తీర్మానించింది ఇది యేమైనట్లు?

మంత్రి రామపాద సాగర్ లేదు

శ్రీ కె నాగిరెడ్డి: రామపాద సాగర్ పూర్తి అయ్యాక కృష్ణా గోదావరి నదీజల వినియోగము జరగాలంటే రామపాద సాగర్ నిర్మాణము జరగాలని ఖోస్లా కమిటీ నివేదికల్లో వున్నదిగదా? మళ్లీగా దాన్ని వదిలివేశారా?

మంత్రి శబరి ప్రాజెక్టు దాని హెడ్ వర్క్స్ మునిగిపోతాయి అంగువల పోలవరముదగ్గర బరాజ్ కట్టే వుద్దేశ ముతో దానిని వదిలివేశారండి

శ్రీ వావిలాల శబరి ఎలాగ అడ్డము వచ్చిందో?

మంత్రి శబరి ప్రాజెక్టుకు అడుగుతున్నందుగనుక

శ్రీ వావిలాల శబరిపై ఎక్కడ కడతారు ప్రాజెక్టు?

మంత్రి వేరే ప్రశ్న వేయండి

శ్రీ కె నాగిరెడ్డి: శబరి అన్నది ఊహాళో వున్నది వూహాళో వున్న రామపాదసాగర్‌కు వూహాలో వున్న శబరి ప్రాజెక్టు అడ్డు వస్తోందా? రెండూ లేవు

శ్రీ వావిలాల శబరివదిలి చెన్నూరి దగ్గర ప్రాజెక్టు కట్టాలనుకున్నారు రామపాదసాగర్‌కు అది అడ్డం వస్తు దని అపుచేశారు. అమెరికన్ యింజనీర్ లు వచ్చి పునాదుల విషయములో ఖర్చు లేదు అన్నారు ఇప్పుడు ఇప్పూరువద్ద డామ్ పోలవరంవద్ద బరాజ్ అలా చివల ఘలితమే గదా? అందువల్ల దీనిని పునరాలోచిస్తారా?

మంత్రి రామపాదసాగర్ వదిలే రాము దానికిబదులు యిప్పుడు ఇప్పూరు దగ్గర డాం పోలవరందగ్గర బరాజ్ కట్టాలని అనుకుటున్నారు దీనికి తొంభై తొమ్మిదికోట్లు ఖర్చు అవుతుందని అందువల్ల

మహమ్మద్ తహసీల్ శబరి ప్రాజెక్టుకు కాలువకోట్లు వ్యయము అవుతుందని అందువల్ల వేశారు ఇప్పుడు రామపాదసాగర్ వస్తుందని దాన్ని అపు చేశారు రామపాద సాగర్ ఆపేశాక శబరి తీసుకుంటారా? మంత్రులు మూరడము తో అభిప్రాయాలు ప్రాజెక్టులగూర్చి మారుతున్నాయా?

మంత్రి మాజీ మంత్రి ఏమి ప్రకటన చేశారో నాకు తెలియదు మంత్రులు మారవచ్చునుగాని ప్రభుత్వం వ తులనుబట్టి ప్రాజెక్టులను కడుతుంది

శ్రీ విశ్వనాథం పోలీ శబరి విషయం ఆలోచిస్తారా?

మంత్రి మంగళ అనంతపురం జిల్లాలో కొమమవుంది దానికి చర్యలు తీసుకోవాలి కాలువ - ఐదువిర్లుగా అక్కడ వాటాలున్నవి ఏకి మొందలో ఏదితిరస్కతో నిర్ణయించుకోవాలి ఒక పూట అన్నము వున్నవారికి రెండో పూట భోజనం పెట్టమన్నట్లువున్నది గౌరవసభ్యుని సూచన

శ్రీ విశ్వనాథం: పండెపంట అంతా గోదావరివారే తినరు. తొందరగా చదగా పండేసే కరవు ప్రాంతాలకు వెంటనే పంపవచ్చును

మంత్రి ఇది కూడా రెయ్యనలె వెంటనే రాకడానికి వీలులేదు

శ్రీ వి శ్రీరామమూర్తి పోలవరము దగ్గర ప్రాజెక్టుకడితే విశాఖపట్నానికి కాల్వ తీయొచ్చునని అది సూటికి 8 వంతులు గిట్టుబాటవుతుందని తెలిసి ఇందువల్ల పనికిబడ్డవారికి త్వరగా ఆయకట్టు కట్టేటట్లు పూర్తి చేస్తారా?

మంత్రి వీలుగావుంటే త్వరగా చేస్తాము ధవళేశ్వరమే కారణము రాష్ట్రములో అన్నీ ముందుకు పోవలసిందే

శ్రీ విశ్వనాథము మంత్రిమనసులో ఆట్టే మార్పు కనిపించలేదు కొరతి ప్రాంతాలకు ధాన్యము లభించేలాగు చేయడానికి వీలుగా ప్రభుత్వ విధానాన్ని పునరాలోచన చేస్తారా?

మంత్రి తప్పకుండా ఆలోచిస్తాము అండీ

లడక్ పరిస్థితి తీవ్రంగా ఉంటుంది

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 6: లడక్‌లో పరిస్థితి తీవ్రంగా ఉందని ఉంటున్నదనీ ఉంటుందనీ ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో అన్నారు అయితే యుద్ధం ప్రారంభిమయ్యే సూచన కనిపించటం లేదని ఆయన అన్నారు సమవరకు మనం యుద్ధాన్ని ప్రారంభించటం అని ప్రధాని స్పష్టంచేశారు

భారత్ తన పరిహద్దులను బలీయం చేసుకున్నదనీ గనీ కేంద్రలను గటి చేసుకుందని వాటిపెగుర్కొనకుండా కొరతి గురించి మాట్లాడగలదని ప్రధాని అన్నారు

నౌకల కొనుగోలు లక్ష్యం పెరుగుదు

న్యూఢిల్లీ ఆగస్టు 6 తృతీయ ప్రణాళికలో భారతి వర్క నౌకల సంపాదనకు చేసుకున్న లక్ష్యాన్ని 37 శాతం టన్నులనుండి 57 శాతం టన్నులకు పెంచినట్లు తెలుస్తున్నది

ఇంగ 2 లక్షల టన్నుల నౌకల ప్రస్తుత నౌకల స్థానం తీసుకుంటాయి మిగతా 3 లక్షల టన్నుల నౌకలు అదనపు నౌకలు.

ఇప్పుడు మళ్లీ లభిస్తోంది

కాల్గేట్ మెంథోలేటెడ్ షేవింగ్ క్రీమ్

ఈ క్రీమ్ చల్లగా ఉంటుంది కనోళ్ళా పాము కూర్చేలా చల్లగా ఉండే దీని మొత్తం ప్రత్యేకమైన పదార్థములతో మరుగుతో గడ్డము చేసుకొనుట త్వరగా మన్నగా మరియు ఎక్కువ పొళ్ళముగా అవుతుంది!

కాలేజ్ పెన కాలేజ్ చేయుటకు కనక లాక్ తర్వాత. చెప్పక తి మరుగుతో గడ్డమును పెత్తగా చేసి పోళ్ళము తెగకుండా గడ్డము మన్నగా మరియు పొళ్ళముగా అయేలా చేస్తుంది. చల్లగా ఇలాగ ఉంటే ఉల్లాసకరమైన అనుభవమునకు ప్రతి రోజు ఉదయమునకే పెన కాలేజ్ ఇలాగ గడ్డము చేసుకోండి!

ఎంత నున్నని గడ్డము!

ఎప్పుడు పొడుపు చేసుకున్నంత — కాలేజ్ షేవ్ స్టిక్ మరియు కాలేజ్ కన్ వ్యూ గడ్డము చేసుకొనుటలో పొడుపుకు పేరుగాంచినది

STATE BANK OF HYDERABAD

స్టేట్ బేంక్ ఆఫ్ హైదరాబాద్

ప్రత్యేక శాసనం అనుసరించి భారతదేశంలో వ్యవస్థాపించబడింది.

పత్యుత్తి బాధ్యతలు పరిమితమైనవి.

స్టేట్ బేంక్ ఆఫ్ ఇండియాకు

సబ్సిడియరీ

మీ సేవలో

అన్నిరకాల దేశీయ వ్యాపారాలకు

విదేశమారకానికి స్టేట్ బేంక్ ఆఫ్ ఇండియా అసీమలూ మరియు దాని సబ్సిడియరీలు 1400 లకు పైగా

మీకు సేవచేయగలవు

మరియు

ప్రపంచమంతా కరెస్పాండెంట్లు గలరు

SISTA S SBH 9 TEL

కార్మికశాసనాల సవరణ

20 వ కార్మిక మహాసభలో వచ్చేవారం పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 6 ఈ వారంలో ఇక్కడ జరగనున్న భారత కార్మిక మహాసభ 20 వ సమావేశంలో పారిశ్రామిక సంబంధాలను సమీక్షిస్తారు ముఖ్యంగా క్రమశిక్షణ నిబంధనావళిని పరిశీలించి ఎవరు నిలువేతి వివాదాలకు ఇంకా ఎదర్యలు తీసుకోవచ్చో అలోచిస్తారు

ఆగస్టు 7 మరి మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో ప్రభుత్వ కార్మిక యజమానుల ప్రతినిధులు పాల్గొంటారు. కేంద్ర కార్మికమంత్రి శ్రీ నుల్లూరీలాల్ నందా అధ్యక్షత వహిస్తారు ప్రభుత్వరంగ పరిశ్రమల నిర్వాహకులు కూడా పాల్గొంటారు

సమ్మెలు లాకౌట్లు, తొలగింపు పనివిరమణలు, తగ్గేటు చూడాలని శ్రీ నందా మధ్య కార్మికమంత్రులను కార్మిక-యజమాని ప్రతినిధులను కోరుతున్నారు క్రమశిక్షణ నిబంధనావళి తుచ తప్పకుండా పాటించేయాలని సూచించారు

కార్మిక సంఘాల సర్దుబాటు విషయమైకూడా రాష్ట్రాల కార్మిక మంత్రులతో శ్రీ నందా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగించారు రేపు వ్యయంగా సంప్రతిస్తారు ప్రభుత్వ పరిశ్రమలలో కార్మిక సంబంధాల వ్యవహారం కేంద్ర ప్రభుత్వమే ఇకనుంచి చూచుకుంటే విషయంకూడా వారితో ప్రస్తావిస్తారు

కార్మికులను రక్షించడం, చర్యలు తీసుకోవడం, కార్మిక శాసనాల సవరణ, కనీసవేతనాలు అంశాలను ఈ సమావేశంలో చర్చిస్తారు ప్రభుత్వ ధీమా పక్షం పని చేసే తీరును సమీక్షిస్తారు పారిశ్రామిక కార్మికులకు క్రొత్తగా తీసవ్యయ సూచికలను రూపొందిస్తారు

శిశుసంక్షేమ సర్వీసుల ప్రయోగ ప్రాజెక్టులు

రు 161.25 లక్షల వ్యయంతో పథకం

న్యూఢిల్లీ ఆగస్టు 2 రు 166 వేల రూపాల వ్యయంతో కూడిన ఒక ఎత్తకం కేంద్ర సమన్వయము శిశుసంక్షేమ సర్వీసుల ప్రయోగ ప్రాజెక్టులను ప్రారంభించాలని పంపిస్తున్నారు

16 నిండని వయస్సువరకు కల పిల్లలందరిని సమగ్రతగా రూపొందించటానికి ఈ ప్రాజెక్టులు హేయపడతాయి ఈ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతి రాష్ట్రంలో ఒక సమాజిక సంక్షేమ బ్లాకును ఎన్నిక చేస్తున్నారు

కేంద్ర సమాజిక సంక్షేమ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సమావేశం సభ్యులు ప్రాజెక్టు నివేదికలో ప్రారంభించటానికి నిర్ణయం తీసుకున్నారు వాటిలో కొన్నింటికి గాంధీ జయంతి అక్టోబర్ 2 1962న ప్రారంభోత్సవం జరుపబడుతుంది

సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధీ సమాజిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ బి నాథ్ మాథూర్ తదితరులు ప్రసంగించారు

ప్రయోగ ప్రాజెక్టులలో పిల్లలకు పనుచిత శిక్షణతో పాటు మధ్యాహ్న భోజనం పాఠశాల ఆరోగ్య సర్వీసులు మూడు ఆటలు, పాటలు సంగీతకళ్ళలు మొదలైన ఇతర పాఠ్యాంశాలు కల్పింపబడతాయి.

ఈ ప్రాజెక్టులను పంచాయతీ సమితుల నిర్వహిస్తాయి రాష్ట్ర ప్రభుత్వ శాఖలు తీసుకోవాలి

బాలలను పుస్తకము పాఠాలుగా మలచటమే ఈ ప్రాజెక్టుల ఆశయమని శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు ఈ ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంతాలలో నూతన జీవితస్థాయి పెంచటంలో ప్రముఖ పాత్రను వహిస్తాయన్నారు

సభకు సహాయమంత్రి శ్రీ బి ఎన్ మూర్తి అధ్యక్షత వహించారు.

కేరళ మిశ్రమ మంత్రివర్గం

ప్రధానికి దేశీయాంగ మంత్రికి తానుపిల్లై హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 4 కేరళ మిశ్రమ మంత్రివర్గ ముఖ్యమంత్రి శ్రీ పట్టంతాను పిళ్ళై నిన్న ప్రధాని నెహ్రూతో నేడు దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొని మిశ్రమ మంత్రివర్గ నిర్వహణను తాము సంపూర్ణ సహకారం మిశ్రమగలమని వాగ్దానం చేశారని అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది

కేరళ ముఖ్యమంత్రి వెళ్ళిరిదృష్టా మిశ్రమ మంత్రివర్గానికి వెంటనే ఎలాంటి యిబ్బందీ రాకపోవచ్చని భావిస్తున్నారు

కేరళ పరిశీలనమంత్రి శ్రీ దామోదరమీనన్ నిన్న దేశీయాంగ మంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకున్నారు

నేపాలీ విమానానికై అన్వేషణ విఫలం

న్యూఢిల్లీ ఆగస్టు 6 గత వారంరోజుల నుండి నేపాలీ విమానపుజాడ యింతవరకూ తెలియలేదు ఈ విమానంకొరకు నేడు కూడ భారత నేపాల్ విమానాలు ప్రాగుట్టిన డీ హావిల్లాండ్ విమానాలు అన్వేషించి నిష్ఫలతతో తిరిగి వచ్చాయి. ఈ విమానంలో నేపాలీ రాయబారితో సహా పదిమంది ఉన్నారు

నేటి అన్వేషణ పశ్చిమ నేపాల్‌లోని పిథోరాఘర్ ధనగర్హి ప్రాంతాలలో జరిగింది ఈ ప్రాంతంలో ఒక విమానం బూడిదరంగాడు క్రింగు గా పోయిందని ధృవపడనివార్త లందాయి

బంగుపారిద్దు ఒక డబోటా కనిపించిందని వార్త యిచ్చిన పట్వారీలిద్దరు చేయగలేదని కాని అతనికాకారం అందచేసిన వాకిలిలోనుకు అన్వేషిస్తున్నారని ఈ తిరిగి ప్రకటన ఇంతకంటికి ఎక్కువ కార్యదర్శి నెల డించారా

ధనగర్హి ప్రాంతంలో ధూమరాశుల అన్వేషణ ప్రారంభింప చేయమని ఖిమ్‌పూరి ఖీరాజిల్లా కలెక్టర్ ఆదేశింప బడ్డట్లు తెలుస్తున్నది.

సెపన్సుజడ్జి తీర్పు త్రోసివేస్తూ ముద్దాయికి యావజ్జీవశిక్ష

హత్యారోపణపై హైకోర్టు న్యాయమూర్తుల నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 16 పడ్డి సత్యనారాయణ అనేవ్యక్తిని హత్య చేశాడనే నేరారోపణపై కృష్ణాజిల్లా అదనపు సెషన్సుజడ్జి కేసును విచారించి ముద్దాయి పడ్డి వెంకటేశ్వరావును విడదలచేయాలని చేసిన నిర్ణయాన్ని త్రోసిపుచ్చుతూ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీయుతులు బాసిరెడ్డి వీరాస్వామిగారు ముద్దాయికి యావజ్జీవ కారాగారవాస శిక్ష విధించారు

సెషన్సుజడ్జి తీర్పుపై ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లను అనుమతించారు

ప్రాసిక్యూషన్ వారి కథనం ముద్దాయి జక్కేశ్వరం కేసు హత్య చేయబడిన సత్యనారాయణ కుటుంబానికి మధ్య శత్రుత్వం వుంటూండేది 1960 జూలై 19 వ తేదీన ముత్తుని కుమారుడు నిందితునిపై దావా తెచ్చాడు అనుకున్నాడు 0 వ తేదీ తెల్లవారగజామున సత్యనారాయణ బజార్ వీధికి వెడుతూండగా ముద్దాయి ఇతని పట్టుకుని పళ్ళాలు ఒకచోట సత్యనారాయణను ముందుకు తోసి ముద్దాయి కత్తి పొడిచాడు పాసిక్యూషన్ వారు 1, 2 3, సాక్షులు నేరం జరుగుతూండగా మాసినాగాగా విచారించబడ్డారు అదనపు సెషన్సు జడ్జి ఈ సాక్షుల కథనాన్ని విశ్వసించక ముద్దాయిని విడుదల చేయాలని ఆదేశించారు

హైకోర్టు న్యాయమూర్తులు కేసును విచారించి తీర్పు చెబుతూ, ప్రత్యక్ష సాక్షులుగా విచారించబడిన వారి కథనాన్ని సెషన్సుజడ్జి విశ్వసించకపోవడానికి గల కారణాలు సమంజసంగా లేవని, ప్రాసిక్యూషన్ కేసును ఈ సాక్ష్యులు పూర్తిగా బలపరుస్తున్నారని, అందువల్ల ముద్దాయి నేరం నిజ వ్యక్తిగా నిర్ణయించి యావజ్జీవ కారాగారవాసశిక్ష విధిస్తున్నామని తెలియజేశారు

శ్రీ పద్మనాభరెడ్డి ముద్దాయి తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రభుత్వం తరపున జోక్యం

త్యాగి రాజీనామా ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 6 పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పదవి శ్రీ పీయర్ పభు డైవ మహావీరి త్యాగి రాజీనామాను కార్యవర్గం ఆమోదించింది

ఒక ప్రధానమైన పదవికి కార్యవర్గంలో ప్రాతినిధ్యం లేకుండా పోయిందని తీవ్రమైనదే అవరం ప్రతినిధి వున్నకోవలని త్యాగి సూచించారు త్యాగి అభిప్రాయాన్ని కార్యవర్గం హర్షించింది

అల్జీరియా జాతీయ సమితి సభ్యుల బాధ్యతలు

బెన్ బెల్లాకు సైనిక వ్యవహారాలు, బౌడియాఫ్‌కు విదేశాంగవిషయాలు

అల్జీర్స్, ఆగస్టు 6 అల్జీరియా విమోచన సంఘం తాలూకు రాజకీయ సమితిలోని ఆయా సభ్యులకు ఉండే బాధ్యతలు రాత్రి నిర్ణయమైనాయి

వాటి వివరం బెన్ బెల్లా - సైనిక వ్యవహారాలు మహమ్మద్ బైదర్ - ఆర్థిక, సమాచార, సాధారణ పరిపాలనా విషయాలు అహ్మద్ బెన్ అల్లా - సామాజిక కార్యనిర్వాహక మండలి అంతరంగిక సమస్యలు రిబాబిటాట్ - పార్టీ జాతీయవర్గాల వ్యవస్థీకరణ. మహమ్మద్ బౌడియాఫ్ - విదేశాంగవ్యవహారాలు, మెహమ్మద్ - విద్య, ప్రజారోగ్య విషయాలు

రాజకీయ సమితి ఇకనుంచీ సామాజిక కార్యనిర్వాహకమండలి, సామాజిక ప్రభుత్వమూ రెండింటి కార్యకలాపాలనూ నిర్వహిస్తుంది

జాతీయ విమోచన సంఘం సంగాలకులు విధానాన్ని నిర్ణయించటము ఇప్పుడు వున్న వివిధ సంస్థలను సమన్వయించటం కర్తవ్యంగా పెట్టుకొంటారు

కార్మిక సలహా సంఘాల ఏర్పాటు

ప్రభుత్వ పరిశీలన హోం మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ ఆగస్టు 4 కార్మికులను శత్రువులుగా భావించరాదని నేడు కేంద్ర యాంగమంత్రి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పుత్రిత్తి కార్మికుల సలహా సంఘాలు ఏర్పాటు చేశారు

ఇదివరకే సమీపంలోవున్న పూర్వ కారాబద్ధ పుత్రిత్తి కార్మిక సంఘం మాత్రమైనప్పుడు ప్రసంగిస్తూ వారు కార్మికులు, పుత్రిత్తి కారులను వ్యక్తిగతంగా ధర్మాలు ఏర్పడితేనే పుత్రిత్తిలో పెట్టుబడుల అభివృద్ధి సాధ్యమని, కారిరుపురు పరస్పరం సహకరించి కృషి చేయాలని విన్నవించారు

కార్మికులకు తమ సమస్యలు వివాదాలనుగూర్చి చర్చించే అవకాశం యివ్వటానికి సలహా సంఘాలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కార్మిక సమాఖ్యలు సంఘాలు పార్లమెంటుకు దిగకుండావుంటే సమ్మెగా పరిణమించటానికి సిద్ధంగా వుంటేనే ఇది సాధ్యమని ఈ విషయంపై ప్రభుత్వ నిర్ణయాలు త్వరలో ప్రకటింపబడతాయని వారు చెప్పారు

గత శుక్రవారం ఉ యం ఢిల్లీలో ప్రధాని శ్రీ నెహ్రూ సమాజ వికాస శాఖ రక్షణ మంత్రుల వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం శ్రీయుతులు నుల్లూరీలాల్ నందా, లాల్ బహదూర్ కూడా చిత్రంలోవున్నారు.

కొదారివారి సూపర్ ఫాస్ఫేటుతో

మీ పొలాన్ని సారవంతం చేస్తే

మీ పలసాయాలు పెరుగుతాయి

ఇది మీ పొలములో ఫాస్ఫేటు కొరతను తీర్చును అత్యధికంగా పత్తువ కల్గించే పదార్థాలు చేరి వుండడం చేత పేళ్లను బలమును కల్గించును. త్వరగా ఏపుగా పెరిగి పంటసాయాన్ని అధికం చేయడానికి తవకరించును ఒక ఎకరం పొలంలో ఉత్తమ పలితాలను పొందడానికి 100 కిలోలు చాలు అభివృద్ధిపరచబడిన వ్యవసాయ విధానాలలో అధిక లాభాలను పొందే మార్గాలను కొతారీ గుణ్ణము మార్కు సూపర్ ఫాస్ఫేటు సూచించును

KOTHARIS SUPERPHOSPHATE

కారిపోకుండా ఉండేటట్లు దోషరహితంగా తీసుకోవడానికి వీలులేకుండా ఉండేట్లు ప్రతి కొతారీ గుణ్ణము మార్కు సూపర్ ఫాస్ఫేటు ఇప్పుడు మెషీనుతో కట్టబడినది.

మీ పొలంలో పాతను త్రవ్వండి కొతారీ గుణ్ణము మార్కు సూపర్ ఫాస్ఫేటు మరియు ఎరువులతో

కయారీ బ్లూ మౌంటెన్ ఎస్టేట్సు & ఇండస్ట్రీస్ లిమిటెడ్

ఓరియంటల్ బిల్డింగ్స్ అర్మీనియన్ స్ట్రీట్ మద్రాసు 1

JWT/KS/BM/1953

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Radhakrishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras 1 Editor S Sambhu Prasad Phone Madras 22244 & 21747 Hyderabad 5/03